ప్రజాశక్తి

మంగళవారం 24 జనవరి 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

దయనీయం... దుర్మార్గం

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో తమ బాధలు అధికారులకు విన్నవించినా పట్టించుకోకపోవడంతో ఓ వృద్ధుడు, ఇద్దరు దంపతులు ఆత్మహత్యకు అనుమతిఇవ్వండి అంటూ స్పందనలో వేడుకున్న దయనీయమైన ఉదంతాలు సోమవారం చోటుచేసుకున్నారు. మరొక ఘటనలో భార్య భర్తలు ఒకరి తరువాత మరొకరు ఆత్మహత్య చేసుకున్న విషాధ ఘటన వెలుగుచూసింది. అత్యంత దయనీయమైన పరిస్థితులలో తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పరిష్కరించడం లేదని నరసరావుపేటలో దంపతులు వాపోయారు. 85 ఏళ్ల వృద్ధుడ్ని అని కనికరం లేకుండా శారీరకంగా చిత్రవధలు పెడుతున్న కన్న కుమారుల నుంచి రక్షణ కల్పించాలని వేడుకొన్న ఘటన జిల్లా పోలీసు కార్యాలయంలో పలువురిని కలిచి వేసింది.

ఆత్మహత్యే శరణ్యం-అనుమతివ్వండి

ప్రజాశక్తి-పల్నాడుజిల్లా

పదే పదే అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాకపోవడంతో వృద్ధ దంపతులు పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని పల్నాడు జిల్లా స్పందనలో పురుగుమందు డబ్బాతో భైఠాయించారు. మీడియాతో బాధితులు కారంపూడికి చెందిన ముత్యాలపాటి మల్లికార్జున రావు, పద్మ వృద్ధ దంపతులు తమ వేదనను విన్నవించారు. మా పొలానికి ముందు భాగంలో ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించుకొని అక్రమ రిజిస్ట్రేషన్లు చేయించుకొన్నారు. మా పొలానికి దారి లేకుండా చేశారు. ప్రశ్నిస్తే దౌర్జన్యం చేస్తున్నారని, గతంలో రెండుసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదు. మా సమస్య పరిష్కరించకపోతే పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని వారు తెలిపారు. స్పందనలో స్పందించిన అధికారులు ఆ వృద్ధ దంపతులను కలెక్టర్ వద్దకు తీసుకువెళ్లగా సమస్యను పరిష్కరించాలంటూ ఫిర్యాదు చేశారు. సమస్యను సత్వరమే విచారించి పరిష్కరించాలంటూ రెవెన్యూ అధికారులను కలెక్టర్

పల్నాడు జిల్లా కలెక్టరేట్ స్పందనలో పురుగుమందు డబ్బాతో వృద్ధ దంపతులు

ఆర్థిక ఇబ్బందులతో దంపతుల ఆత్మహత్య

ప్రజాశక్తి -సత్తెనపల్లి : ఆర్థిక ఇబ్బందులతో కుటుంబంలో తలెత్తిన వివాదాల కారణంగా భార్యాభర్తలు ఒకరి తర్వాత మరొకరు ఆత్మ హత్య చేసుకున్నారు. పల్నాడు జిల్లా సత్తెన పల్లి మండలం గోరంట్లలో నివాసం ఉంటున్న భార్యా భర్తలు మాగంటి శివలక్ష్మి (35) మాగంటి వెంకట సుబ్బారావు(40) లు రెండు రోజుల వ్యవధిలో వేర్వేరుగా ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం అమరావతికి చెందిన శివలక్ష్మికి క్రోసూరు మండలం 88 తాళ్ళూరుకు చెందిన మాగంటి వెంకట సుబ్బారావుతో సుమారు ఐదు సంవత్సరాల క్రితం వివాహమైంది. గోరంట్లలో నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్నారు. సుబ్బారావు భవన నిర్మాణ పనులు చేస్తుండగా శివలక్ష్మి కూలిపనులకు వెళుతుంది. వీరిద్దరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుమార్తె నందిని 10వ తరగతి చదువుతుండగా కుమారుడు నాగ అభిమన్యు అంగన్వాడీ పాఠశాలకు వెళుతున్నాడు. మద్యానికి బానిసకావటంతో తరుచు భార్యా భర్తల మధ్య తరచూ గోడలు

మృతులు వెంకట సుబ్బారావు, శివలక్ష్మి

తల్లిదండ్రులు ఆత్మహత్యతో అనాధలైన పిల్లలు

2 లో

ఆత్మహత్యకు అనుమతి ఇవ్వండి

బిడ్డల బాధలను భరించలేని ఓ తండ్రి ఆవేదన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కన్న బిడ్డలే కాల యములై ఆస్తుల కోసం తనను నిత్యం కొడుతూ చంపడానికి చూస్తున్నారని స్థానిక సంగడిగుంటకు చెందిన 85 ఏళ్ల వృద్ధుడు మహబూబ్‌ఖాన్ స్పందనలో జిల్లా ఎస్‌పిని ఆశ్రయించిన దయనీయమైన ఘటన సోమవారం గుంటూరులో జరిగింది. మహబూబ్‌ఖాన్ మీడియాతో మాట్లాడుతూ తనకు ముగ్గురు కుమార్లు..ఒక కుమార్తె ఉన్నారు. తాను కోట్ల రూపాయల ఆస్తులను సంపాదించాను. ఆ డబ్బును, ఆస్తులను ఇప్పటికే కొడుకులకు ఇచ్చాను. కుమారులకు వివాహం కాలేదు. కుమార్తె అనారోగ్య సమస్యలతో బాధపడుతుంది. తనపేరున ఉన్న భూమిని కూడా అమ్మి నగదు ఇవ్వాలని తన కుమారులు తీవ్రంగా వేధిస్తున్నారని వాపోయారు. తనను, తన కుమార్తెను కూడా వేధిస్తున్నారు. గతంలో తాను బంగారం, పొగాకు వ్యాపారం చేశాను. చాలా సంపాదించారు. నాకు రక్షణ కల్పించండి లేకపోతే ఆత్మహత్య చేసుకొనే అవకాశం కల్పించాలని స్పందనలో ఫిర్యాదు చేసినట్టు వివరించారు. బిడ్డలు విచక్షణా రహితంగా కొడుతున్నారంటూ పొరుగువారు వచ్చి సర్దుబాటు చేయడానికి వస్తే వారినికుడా రావద్దంటు హుకుం జారిచేస్తారంటు ఆవేదన వ్యక్తం చేశారు. వేడినీళ్ల పోస్తున్నారని, తలుపులు వేసి కర్రలతో కొడుతున్నట్టు వాపోయారు. ఈ ఫిర్యాదుకు స్పందించిన అధికారులు దర్యాప్తు చేసి తగిన చర్యలు తీసుకోవాలని లాలాపేట పోలీసులను ఆదేశించారు.

గన్నవరం విమానాశ్రయంలో చే గువేరా కుమార్తె అలైద గువేరా, మనుమరాలు ఎస్తిఫినా గువేరాకు స్వాగతం పలుకుతున్న సిపిఎం, సిపిఐ నేతలు వి.శ్రీనివాసరావు, వై.వెంకటేశ్వరరావు, ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు తదితరులు

విమానాశ్రయంలో చేగువేరా కుమార్తె, మనుమరాలికి ఘన స్వాగతం

ప్రజాశక్తి - గన్నవరం : విజయవాడ ఎంబీ విజ్ఞాన కేంద్రంలో జరిగే క్యూబా సంఘీభావం సభలో పాల్గొనేందుకు హైదరాబాదు నుండి విమానంలో చేగువేరా కుమార్తె అలైద గువేరా, మనుమరాలు ఎస్తిఫినా గువేరా సోమవారం ఉదయం 9.30 గంటలకు గన్నవరం చేరుకున్నారు. విమానాశ్రయంలో సిపిఎం, సిపిఐ నేతలు వారికి ఘన స్వాగతం పలికారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు, బార్ కౌన్సిల్ సభ్యులు, ఐలు రాష్ట్ర అధ్యక్షులు సుంకర రాజేంద్ర ప్రసాద్, సిపిఐ రాష్ట్ర నాయకులు అక్కినేని వనజ, ఓబులేసు, ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ ఫోరం నాయకులు బుడ్డిగ జమిందార్, అక్కినేని చంద్రం తదితరులు వారికి పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు. సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, జిల్లా నాయకులు కె.వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి ఎం.ఆంజనేయులు, నాయకులు జయమ్మ, బి.మరియదాసు, సిపిఐ గన్నవరం సమితి కార్యదర్శి పెద్దు వాసుదేవరావు, నాయకులు ముక్కామల ఉమామహేశ్వరరావు, కాట్రగడ్డ రామచంద్ర జోషి, కె.విజయరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, రిటైర్డ్ అధ్యాపకులు మద్దుకూరి విజయకుమార్, డాక్టర్ వి.స్వర్ణ కుమారి తదితరులు స్వాగతం పలికారు. అమెరికన్ సామ్రాజ్యవాదం నశించాలని నినాదాలు చేస్తూ రెడ్ సెల్యూట్ చెప్పారు. గన్నవరం మండలం కేసరపల్లికి చెందిన వికెఆర్ కళాశాల విద్యార్థినులు పెద్ద సంఖ్యలో చేరుకుని వారిని చూసేందుకు ఆసక్తి కనబరిచారు. చే గువేరా కుమార్తెకు కరచాలనం చేశారు. చే గువేరా కుమార్తె, మనుమరాలితోపాటు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఆర్.అరుణ్‌కుమార్ ఉన్నారు. అనంతరం వారు రోడ్డు మార్గంలో విజయవాడ వెళ్లారు.

వార్తలు మెయిన్‌లో

మాజీ మంత్రి సుచరిత డ్రైవరు ఆత్మహత్య

అప్పులు బాధల వల్లే అంటున్న పోలీసులు

▶ 2లో

అర్హులైన పేదలకు ఇళ్లపట్టాలివ్వాలి

ఏడువేల మందికి ఇచ్చిన హామీని నెరవేర్చాలి

తాడేపల్లి ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు

▶ 5లో

నరసరావుపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న బాధిత రైతులు, నాయకులు

▶ 2లో

కల్తీ పత్తి విత్తన కంపెనీలపై చర్యలు తీసుకోండి

- ఎకరాకు రూ.60 వేలు పరిహారమివ్వాలి - నరసరావుపేటలో రైతుల ర్యాలీ, జెసికి ఫిర్యాదు

దయనీయం... దుర్మార్గం

ఆత్మహత్యే శరణ్యం - అనుమతివ్వండి

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. కారంపూడి గ్రామం గురుకుల పాఠశాల పక్కనే తమకు 5.43 ఎకరాల భూమి ఉందని, ముందు భాగంలో ప్రభుత్వ డొంక పోరంబోకు భూమి ఉండగా గతంలో కొందరు అధికార పార్టీకి చెందిన వ్యక్తులు అక్రమ రిజిస్ట్రేషన్లు చేయించుకుని కొంత భాగాన్ని ఆక్రమించగా, మరో ఐదుగురు వ్యక్తులు పంచాయతీ సెక్రెటరీ ద్వారా గ్రామకంఠం సర్వే నెంబరు వేసుకొని అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేయించి భూమిని ఆక్రమించారని ఫిర్యాదు చేశారు. తమ ఐదు ఎకరాల భూమికి ముందు భాగంలో ఉన్న ప్రభుత్వ భూమి నుండి ఉన్న దారిని డొంక పోరంబోకు ప్రభుత్వ భూమిని ఆక్రమించడంతో మా భూమికి దారి లేక కొనేవాళ్ళు లేరని వాపోయారు. తమకు న్యాయం జరగకపోతే ఆత్మహత్య శరణ్యమని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆర్థిక ఇబ్బందులతో దంపతుల ఆత్మహత్య

జరుగుతున్నాయి . ఈనేపథ్యంలో శనివారం రాత్రి ఇంటినుండి వెళ్ళి వ్యవసాయ బావిలో పడి ఆత్మహత్య చేసుకుంది. భార్య ఆత్మహత్య చేసుకోటంతో మనస్తాపంతో భర్త సుబ్బారావు క్రోసూరు సమీపంలో గ్రందిశిరి రోడ్డు లో పురుగు మందు తాగి సోమవారం ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లి తండ్రులు మతి చెందటంతో పిల్లలు అనాదలయ్యారు. మతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

ఎడ్ల పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి-నరసరావుపేట

ఒంగోలు జాతి ఎడ్లు ప్రపంచంలో ఎక్కడ ఈ జాతి పశువుల జాడ ఇంత వరకు లభించలేదని, వ్యవసాయంలోనూ, పోటీల్లోనూ చురుగ్గా ఉంటాయిని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట సత్తెనపల్లి రోడ్డులో గల జిల్లా క్రీడా ప్రాంగణంలో ఆదివారం ప్రారంభమైన గోపిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి మెమోరియల్ జాతీయస్థాయి ఒంగోలు ఎడ్ల బల ప్రదర్శన పోటీలలో భాగంగా సోమవారం రెండు పళ్ళ విభాగంలో బల ప్రదర్శన పోటీలు జరిగాయి. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్, పార్లమెంటు సభ్యులు లావు శ్రీకష్ణదేవరాయలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆదివారం పాల పళ్ళ విభాగంలో బల ప్రదర్శన చాటిన 28 జతలలో ప్రతిభ చాటిన మొదటి 10 ఎడ్ల జతల యజమానులకు నగదు బహుమతి పంపిణీ చేశారు. సోమవారం జరిగిన రెండు పళ్ళ విభాగంలో వివిధ ప్రాంతాలకు చెందిన 18 జతల ఎడ్లు బల ప్రదర్శనలో తలపడగా బాపట్ల జిల్లా మండల కేంద్రం మార్టూరు, పల్నాడు జిల్లా మాచర్ల మండలం పిన్నెల్లి గ్రామానికి చెందిన రిహాన్ ఎడ్ల జత నిర్ణీత సమయంలో 3704 అడుగులు మేర లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. నంద్యాల జిల్లా ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన ఒగురు చిన్న సుబ్బారాయుడు ఎడ్ల జత 3600 అడుగులు లాగి ద్వితీయ స్థానం సాధించగా చిత్తూరు జిల్లా పొన్నూరు మండలం గోళ్ళమూడిపాడుకి చెందిన ఉప్పల లక్ష్మయ్య చౌదరి ఎడ్ల జత 3511 అడుగులు లాగి తృతీయ స్థానంలో నిలిచాయి. బల ప్రదర్శనలో తలపడ్డ ఒకటి నుంచి పది జతలకు నగదు బహుమతి పంపిణీ చేయగా అన్ని జతలకు నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో జ్ఞాపికలను, కన్సోలేషన్ బహుమతులను అందజేసి యజమానులు ఘనంగా సన్మానించారు. ఎడ్ల బలప్రదర్శన పోటీలను తిలకించేందుకు అధిక సంఖ్యలో వచ్చిన రైతులకు ప్రజలకు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఉచిత భోజన మంచినీటి వసతి ఏర్పాటు చేశారు.

కల్తీ పత్తి విత్తన కంపెనీలపై చర్యలు తీసుకోండి

- ఎకరాకు రూ.60 వేలు పరిహారమివ్వాలి
- నరసరావుపేటలో రైతుల ర్యాలీ, జెసికి ఫిర్యాదు

జెసికి వినతి పత్రం ఇస్తున్న బాధిత రైతులు, నాయకులు

ప్రజాశక్తి -పల్నాడు జిల్లా

కల్తీ విత్తనాలు అమ్మిన కంపెనీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, నష్టపోయిన పత్తి తమను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం పల్నాడు జిల్లా కలెక్టరేట్ వద్ద రైతులు ధర్నా నిర్వహించారు. ఎపి రైతు సంఘం, ఎపి కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత నరసరావుపేట మున్సిపల్ కార్యాలయం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్పందనలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై రాధాకృష్ణ, ఎపి రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ.. పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం తాళ్ళచెరువు గ్రామంలో 200 మంది రైతులు 600 ఎకరాల్లో గంగా కావేరి కంపెనీల నకిలీ విత్తనాలు వేసి దాదాపు రూ.3.50 కోట్లు నష్టపోయారని, వారిలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, కౌలు రైతులు అధికంగా ఉన్నట్లు తెలిపారు. గత నాలుగు నెలలుగా అధికారులకు విన్నవించినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఎకరానికి 10 క్వింటాలు దిగుబడి రావాల్సిన పంట నకిలీ విత్తనాలతో కేవలం ఒకటిన్నర క్వింట వచ్చి రైతు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఎకరాకు రూ.60 వేలు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన జెసి శ్యాం ప్రసాద్ జిల్లా వ్యవసాయ అధికారి మురళితో చర్చించారు. పంట నష్టం వివరాలపై వారం రోజుల్లో నివేదించాలని ఆదేశించారు. సమగ్ర విచారణ చేపట్టి న్యాయం చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ బాధితులకు న్యాయం జరగని పక్షంలో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కే.వి.వి ప్రసాద్, దాబెల్ల వెంకటేశ్వర్లు, గుంటుపల్లి బాలకష్ణ, కామినేని రామారావు, తమ్మిశెట్టి హనుమంతరావు, మెట్టు పిచ్చిరెడ్డి, బి.నాగేశ్వరరావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి గంజిమల్ల రవిబాబు పాల్గొన్నారు.

యార్డులో దిగుమతి సంఘం కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి తదితరులు

రైతులు, వ్యాపారులు రెండు కళ్ళుగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ నేతత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఇరువురికీ సమన్యాయం చేస్తూ సుపరిపాలన చేస్తున్నట్లు శాసనమండలి సభ్యులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి ప్రకటించారు. మిర్చియార్డు ఆవరణలో ఏర్పాటు చేసిన ది గుంటూరు చిల్లీస్ మర్చంట్స్ అసోసియేషన్ దిగుమతి సంఘం నూతన కార్యాలయాన్ని మిర్చి యార్డు చైర్మన్ చంద్రగిరి ఏసురత్నంతో కలిసి సోమవారం ప్రారంభించారు.

సభకు దిగుమతి సంఘం నూతన అధ్యక్షుడు లేళ్ళ పెద్ద అప్పిరెడ్డి అధ్యక్షత వహించారు. సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ పట్నం బజారు నుంచి యార్డు ప్రాంగణంలోకి ఈ కార్యాలయాన్ని మార్చడం వల్ల రైతులకు ఎంతో ఉపయోగం అన్నారు. రాష్ట్రంలోని అన్నిమార్కెట్ యార్డులలో ఉన్న సంఘాలకు ఆదర్శంగా నిలిచేలా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. అందుకు అవసరమైన సహాయ సహకారాలు అందజేసేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు లేళ్ళ అప్పిరెడ్డి వెల్లడించారు. మిర్చియార్డు చైర్మన్ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ త్వరలోనే దిగుమతి సంఘం కార్యవర్గంతో పాటు మిగిలిన అన్ని సంఘాల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మిర్చియార్డును అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. దిగుమతి సంఘం మాజీ అధ్యక్షుడు కుర్రి సాంబిరెడ్డి, వ్యాపారస్తులు కనకమేడల వేణుగోపాల్, తిమ్మిశెట్టి నారాయణ, కేమార్కు శ్రీనివాసరెడ్డి, కొత్తా రాఘవరావు, మిర్చియార్డు కార్యదర్శి ఐ.శ్రీనివాసరెడ్డి, దిగుమతి సంఘం ఉపాధ్యక్షుడు తుమ్మలపల్లి రామారావు, కార్యదర్శి దాది నరేంద్రబాబు, సహాయ కార్యదర్శి షేక్ కరీముల్లా, కోశాధికారి కర్పూరపు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సుచరిత డ్రైవరు ఆత్మహత్య

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

చెన్నకేశవులు(ఫైల్)

మాజీ హోం మంత్రి మేకతోటి సుచరిత డ్రైవరు చెన్నకేశవులు సోమవారం రాత్రి గుంటూరులో తుపాకితో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బ్రాడీపేటలోని 6వ లైను 12వ అడ్డరోడ్డులోని సుచరిత ఇంటికి సమీపంలో కేటాయించిన విశ్రాంత గదుల్లో ఉండేందుకు సోమవారం రాత్రి మరో కానిస్టేబుల్‌తో కలిసి తన గదికి చేరుకున్నాడు. అతనితో వచ్చిన కానిస్టేబుల్ తన వద్ద ఉన్న రివాల్వర్‌ను పక్కన ఉంచి బాత్రూమ్‌కు వెళ్ళాడు. ఈ సమయంలో చెన్నకేశవులు ఆ రివాల్వర్ తీసుకోని కాల్చుకున్నాడు. ఘటన స్థలాన్ని జిల్లా ఎస్‌పి ఆరీఫ్ హఫీజ్ సందర్శించి ఘటనకు కారణాలను తెలుసుకున్నారు. అప్పుల బాధ తాళలేక చెన్నకేశవులు ఆత్మహత్యకు పాల్పడ్డట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది.. అయితే అప్పులు బాధలు కాకుండా ఆత్మహత్యకు మరి ఏ ఇతర కారణాలు ఉన్నాయా అన్న కోణంలో కూడా విచారణ చేస్తున్నారు. చెన్నకేశవులు పోలీసు శాఖలో హెడ్ కానిస్టేబుల్‌గా కూడా పనిచేస్తున్నారు. సుచరిత హోంమంత్రిగా ఉన్నప్పుడు డ్రైవరుగా చేరారు. అప్పటి నుంచి ఆమె వద్ద డ్రైవరుగా కొనసాగుతున్నారు. అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృత దేహాన్ని గుంటూరు ప్రభుత్వఆస్పత్రికి తరలించారు.

వాలీబాల్ టోర్నమెంట్ విజేతగా బిఎంసి యూత్

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరంలో జనవరి 18 నుండి 23 వరకు ఫణింద్రబాబు మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్ కత్తిక మల్లికార్జునరావు ఆధ్వర్యంలో జరిగిన పోటీలలో గ్రామానికి చెందిన బిఎంసి యూత్ ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. రన్నర్‌గా వడ్డేశ్వరం చక్రి టీమ్ నిలిచింది. విజేతలకు టోర్నమెంట్ కప్, మొదటి, ద్వితీయ స్థానాలలో గెలుపొందిన టీమ్‌లకు నగదును నిర్వాహకులు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంజి ట్రోఫీ ప్లేయర్, అండ్ డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్, ఎస్సార్ యూనివర్సిటీ డాక్టర్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం గెలుపొందిన వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు మొదటి బహుమతిగా రూ.20,116, రెండో బహుమతిగా 10,116 లను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి గ్రామ నాయకులు కత్తిక మల్లికార్జునరావు, డాక్టర్ విజయ్ సైస్, ఆర్గనైజర్ గుంపెన గోపిరాజు, దుంపల చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

ఈశ్వర్‌ను సత్కరిస్తున్న ఉత్సవ కమిటీ

రేడియో ఆర్టిస్ట్ మంజునాథ్ ఈశ్వర్‌కు సత్కారం

ప్రజాశక్తి -తెనాలి రూరల్

స్థానిక బోస్ రోడ్డులోని పెమ్మసాని థియేటర్లో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారథ్యంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం ఎన్టీఆర్ నటించిన ఒకే కుటుంబం తెలుగు చలనచిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు .కళాకారుల సత్కారాలలో భాగంగా ప్రముఖ రేడియో, టీవీ ఆర్టిస్ట్, సాంఘిక నాటక కళాకారుడు దేవి శెట్టి మంజునాథ ఈశ్వర్‌ను సత్కరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఊసరపు రాజ్యలక్ష్మి ,చెన్నుపాటి తేజ

హెలిబైకర్ ఎలెనా ఆక్సింట్‌కు సన్మానం

ప్రజాశక్తి-గుంటూరు

ఎలెనా ఆక్సింట్‌ను సత్కరిస్తున్న విద్యార్థులు

ఇటలీకి చెందిన ఎలెనా ఆక్సింట్ (హెలిబైకర్)ను గుంటూరులోని స్థానిక పండరీపురంలో 3వ లైన్‌లోని పులుగు దీపక్ (మ్యాథ్స్ లెక్చరర్, గవర్నమెంట్ కళాశాల, కృష్ణా జిల్లా) నీట్, జెఈఈ-2023 కోచింగ్ క్యాంప్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఉమన్ ఎంపవర్‌మెంట్ గురించి, తన ప్రపంచ పర్యటన గురించిన విశేషాలను విద్యార్థులకు ఎలెనా ఆక్సింట్ తెలియజేశారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. దీపక్ ఆధ్వర్యంలో ఎలెనాను కోచింగ్ సెంటర్ సిబ్బంది, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. భారత దేశం గొప్పతనం గురించి వివరించే పుస్తకం 'స్పేస్ సైన్స్'ను దీపక్ బహూకరించారు. ఈ సందర్భంగా ఎలెన్ మాట్లాడుతూ తనపై చూపిన ఆదరాభిమానాలు తనకు ఎంతో ఆనందం, ఉత్సాహాన్నిచ్చాయని అన్నారు. మూడున్నరేళ్ల క్రితం ఇటలీలో బైక్‌పై తన ప్రపంచ యాత్ర మొదలైందని చెప్పారు. ఇప్పటి వరకు 28 దేశాల్లో పర్యటించానని, ఎక్కడా ఏ హోటల్‌లో తాను బసచేయలేదని, విభిన్న సంస్కృతులు, ప్రదేశాలు తనను ఎంతో ప్రభావితం చేశాయని అన్నారు. తన పర్యటనలో భాగంగా చెన్నై నుంచి వైజాగ్ వెళ్తూ మార్గమధ్యంలో గుంటూరులోని దీపక్ కోచింగ్ సెంటర్‌కు వచ్చినట్లు చెప్పారు.

ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి -పొన్నూరు రూరల్

పొన్నూరు పట్టణ సాంబశివ నగర్ కాలనీ 17వ వార్డు సచివాలయం పరిధిలో నూతనంగా నిర్మించిన డాక్టర్ వైయస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, శాసనమండలి చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉచిత వైద్యం అందించడమే ప్రభుత్వ ధేయమన్నారు.

భవనం పై నుంచి జారి పడి కార్మికునికి గాయాలు

ప్రజాశక్తి - తుళ్లూరు: తుళ్లూరు గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు ప్రమాదవశాత్తూ భవనం పై నుంచి జారిపడడంతో గాయాలైన సంఘటన సోమవారం తుళ్లూరులో జరిగింది .స్థానిక బిసి కాలనీకి చెందిన తుళ్లూరు సాంబయ్య తోటి కార్మికులతో కలిసి భవనంపై పనిచేస్తుండగా జారి కిందపడడంతో అతనిని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తీసుకెళ్లారు. అనంతరం వైద్యాధికారి డి .శ్రీనివాస్ సూచన మేరకు గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

వినుకొండ: స్థానిక మార్కాపురం వద్ద గుంటూరు కర్నూలు జాతీయ రహదారి పసుపులేరు బ్రిడ్జి పై సోమవారం రాత్రి రోడ్డు ప్రమదం జరిగి ముగ్గురికి తీవ్రంగా గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. సత్తెనపల్లి మండలం ఇరుకుపాలెం గ్రామానికి చెందిన కాజా జిలాని, మొగిలి చందు, ఎడవల్లి శ్రీనులు ద్విచక్ర వాహనంపై శ్రీశైలం వెళుతుండగా ప్రమాదానికి గురయాయరు. 108 సహాయంతో క్షతగాత్రులను వినకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పట్టణ సీఐ అశోక్ బాబు ప్రభుత్వాస్పత్రిలోని క్షతగాత్రులను పరామర్శించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మిర్చి నిల్వలు

		బ్యాగులు
మిర్చి దిగుమతి	:	1,07,429
మిర్చి ఎగుమతి	:	98,686
మిర్చి నిల్వ	:	43,884

మిర్చి ధరలు

	రూపాయలలో
334	8000 - 26000
నెం.5	10000 - 22000
273	12500 - 18800
341	8300 - 22000
4884	14000 - 18000
సూపర్-10	19000 - 23900
నాన్ ఎసి	
తేజ	8000 - 23500
బడిగి	8500 - 26500
దేవనూరు డీలక్స్	8000 - 23500
తాలుకాయలు	4,000 - 13,000

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-మాచర్ల : జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జయప్రదం చేయాలని తహాశీల్దార్ రమేష్‌కుమార్, కమీషనర్ ఇవి రమణబాబులు బిఎల్ఓలను కోరారు. స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో సోమవారం పట్టణ, రూరల్ బిఎల్ఓలతో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకోని ప్రత్యేక సమీక్ష సమావేశం జరిగింది. సమావేశంలో తహాశీల్దార్ రమేష్‌కుమార్, కమీషనర్ ఇవి రమణబాబులు మాట్లాడుతూ ఈ నెల 25న బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకోని ప్రతి పోలింగ్ స్టేషన్‌లో ఆయా బూత్‌ల వారిగా ఉన్న జాబితాలతో బిఎల్ఓలు అక్కడే ఉండాలన్నారు. ఇటీవల చేర్పుల ద్వారా నూతన ఓటర్లగా నమోదు అయిన వారికి ఐడి కార్డులు ఇచ్చి ఓటర్ల విధులపై వారికి అవగాహన కల్పించాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో 80 ఏళ్లు దాటిన ఓటర్లను గుర్తించి వారికి ప్రత్యేకంగా సన్మాన కార్యక్రమం చేపట్టాలన్నారు. ప్రతి ఓటరు వివరాలకు అతని ఆధార్‌ను అనుసంధానం

బిఎల్ఓలతో మాట్లాడుతున్న తహాశీల్దార్, కమిషనర్

చేయాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో కూడ ఓటు చేర్పుకు, తొలగింపుకు, షిఫ్టింగ్‌కు తగిన ఫారాలు అందుబాటులో ఉంచి ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. వచ్చిన క్లెయిమ్ ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. సమావేశంలో ఎన్నికల డిప్యూటి తహాశీల్దార్ షేక్ బాషా, కార్యాలయ డిప్యూటి తహాశీల్దార్ వాణి,ఆర్.ఐ పణికుమార్, సిబ్బంది వలి, బిఎల్ఓలు పాల్గొన్నారు.

చిత్ర లేఖనం పోటీల్లో వడ్డేశ్వరం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఈనెల 21వ తేదీ భారత స్వాతంత్ర సమరయోధులు అనే అంశంపై, బెజవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వినుకొండలో జరిగిన రాష్ట్రస్థాయి చిత్రలేఖన పోటీలలో ఎంటిఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం జడ్పీ హైస్కూల్ విద్యార్థులు 12 బహుమతులు సాధించి ప్రతిభను చాటారు. ఈ పోటీలలో మొత్తం 78 మంది విద్యార్థులు పాల్గొనగా ఒకే పాఠశాలకు చెందిన జడ్పీ హైస్కూల్ విద్యార్థులు 12 మందికి బహుమతులు లభించడం అభినందించదగ్గ విషయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి సుబ్బారావు సోమవారం తెలిపారు. అదేవిధంగా 9వ తరగతి విద్యార్థిని సరిగల శిరీష గీచిన ఝాన్సీ లక్ష్మీబాయి చిత్రానికి బాల చిత్ర కళా ప్రవీణ అవార్డును నిర్వాహకులు బహుకరించారు. అదేవిధంగా ప్రోత్సాహ బహుమతిగా రూ. 500 నగదును శిరీషకు అందజేసేనట్లు సుబ్బారావు తెలిపారు. ముగ్గురు విద్యార్థులకు బంగారు పథకాలు, ఏడుగురికి రజిత పథకాలు,

పతకాలు సాధించిన విద్యార్థులతో ప్రధానోపాధ్యాయులు జి.సుబ్బారావు

ఒకరికి కాంస్య పథకము లభించాయని అన్నారు. విద్యార్థులను ప్రోత్సహించిన చిత్రలేఖన ఉపాధ్యాయులు సిహెచ్‌విఆర్ సత్యనారాయణను, పథకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, ఈ లక్ష్మీనారాయణ, సుందర్ రాజు, వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు అదుపులో కోత ముక్క బృందం

కోతముక్క శిబిరంపై దాడి

ప్రజాశక్తి-తెనాలి

కోతముక్క శిబిరంపై పోలీసులు దాడి చేసిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. రూరల్ ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు వెల్లడించిన వివరాల ప్రకారం రూరల్ గ్రామం కఠెవరం కాల్వకట్టపై కోతముక్క ఆడుతున్న సమాచారంతో పోలీసులు దాడి చేశారు. శిబిరంలో మొత్తం 9 మంది పేకాడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఏడుగురిని అదుపులోకి తీసుకోగా, ఇరువురు పరారయ్యారని, వారిపై కూడా కేసు నమోదు చేశామని, వారి నుంచి రూ.5450 స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు.

ఆర్టీసి బస్సును ఢీ కొన్న లారీ

ప్రజాశక్తి-తెనాలిరూరల్: ఆర్టీసీ బస్సును లారీ ఢీ కొట్టిన ఘటన సోమవారం రూరల్ గ్రామం సంగంజాగర్లమూడిలో జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం తెనాలి నుంచి గుంటూరు వెళుతున్న ఆర్టీసి బస్సును ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొట్టింది. ముందు వెళుతున్న వాహనాన్ని దాటే ప్రయత్నంలో ప్రమాదం జరిగినట్లు స్థానికులు వెల్లడించారు. విషయం తెలుసుకున్న రూరల్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని, రెండు వాహనాలను స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారు.

మద్యం విక్రేత అరెస్టు

ప్రజాశక్తి-తెనాలి

అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిను ఎస్ఈబి అధికారులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. స్థానిక చెంచుపేటలో సోమవారం ఓ వ్యక్తిని అనుమానించి, ఎస్ఐ వినీతా నేతృత్వవలో ఎస్ఈబి సిబ్బంది తనిఖీ చేశారు. అతని వద్ద 10 క్వార్టర్ల మద్యం స్వాదీనం చేసుకుని, అతనిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. గుడివాడకు చెందిన వ్యక్తిగా ఎస్ఈబి అధికారులు గుర్తించారు.

పుర పరిపాలనా శాఖ

పిడుగురాళ్ళ పురపాలక సంఘం

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

సుమారు రూ.4.25 లక్షల విలువ గల 1నెం. పనికి టెండరు ఐ.డి.నెంబరు 587962 తేది.24-01-2023 "మునిసిపల్ జనరల్ ఫండ్స్" క్రింద టెండరు ఆహ్వానించడమైనది. పూర్తి వివరములు ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.eprocurement.gov.in నందు చూడగలరు. టెండరు దాఖలు చేయుటకు చివరి తేది.27-01-2023.

కమీషనరు
పిడుగురాళ్ళ పురపాలక సంఘం

షార్ట్ సర్క్యూట్‌తో షెడ్డు దగ్ధం

రెండు గేదెలు మృతి

ప్రజాశక్తి- కారంపూడి

విద్యుత్ సర్క్యూట్‌తో పెంకుల షెడ్డు దగ్ధమై రెండు గెదలు మృతి చెందిన సంఘటన మండలంలోని చింతపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన చిరుమామిళ్ల రామలక్ష్మయ్య,వెంకటేశ్వర్లు అన్నదమ్ములు గొడ్ల సావిడిలో గేదలను కట్టేసుకుని ఉన్నారు. దొడ్డిలో ఉన్న విద్యుత్ తీగలు ఒకదానికొకటి రాసుకొని షార్ట్ సర్క్యూట్ తగలడం వల్ల షెడ్యూల్లో ఉన్న రెండు గేదలు మృతి చెందాయి. వాటి విలు ఒక్కొక్కటి రూ. 80,000 ఉంటాయని బాధితులు తెలిపారు. దొడ్డిలో ఉన్న వరిగడ్డి, పైపులు వంటి సామాగ్రి పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. పిడుగురాళ్ల నుండి ఫైర్ ఇంజన్ సిబ్బంది వచ్చి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. అప్పటికే తీవ్ర నష్టం జరిగిందని ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు కోరుకుంటున్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - తుళ్లూరు

మండలంలోని మందడం శివారు గ్రామం తాళ్ళాయ పాలెం రోడ్డు పక్కన గుర్తు తెలియని మృత దేహం లభ్యమైన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. సుమారు 30 ఏళ్ల వయస్సు కలిగి ఉన్నాడు. మృతదేహం పై డెమో అనే రెండు ఇంగ్లీష్ అక్షరాలతో డ్రాయర్ తప్ప వేరో దుస్తులు లేవు. ఒంటిపై ఎలాంటి గాయాలు లేవు. మృతి చెందిన వ్యక్తి బక్క పలుచగా సుమారు 5.4 అడుగుల ఎత్తు కలిగి ఉన్నాడు. విఆర్ఓ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం మృతదేహాన్ని గుంటూరు ప్రభుత్వా సుపత్రిలో భద్రపరిచినట్లు సీఐ ఆనందరావు తెలిపారు. మృతదేహం ఆనవాళ్లు తెలిసినవాళ్లు తుళ్లూరు పోలీస్ స్టేషన్ నెం: 08645 2 44433కు తెలియజేయాలని ఆయన కోరారు.

IN THE COURT OF THE CHAIRMAN MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM IX ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT AT :: HYDERABAD

MV OP.No, 1812 of 2021

Between:
S. Ranjeeth alias Ranjeeth Kumar ...Petitioner
AND
V. Janardhan and others ..Respondents

To
V. Janardhan S/o. Nageshwara Rao, R/o. D.No.1-40, 15th Ward, Macherla, Guntur - 522426, A.P. ...(Respondent No.1)

Take notice that the above case is posted on **10.02.2023** at **10:30** a.m. for your appearance either personally or through an advocate. If you fail to appear, you will be set ex-parte and the matter will be decided as per the materiaal available on record.

(BY ORDER OF THE COURT)
Hyderabad, Dt. 20.01.2023

P. RAMAKRISHNA REDDY
Advocate
Hyderabad,
prkreddy.advocate@gmail.com

IN THE COURT OF THE PRINCIPAL. SENIOR CIVIL JUDGE, TENALI
I.A. 271/19 in DS 57/19

Between
వెలగానీరజ ...వాది/పిటిషనర్
VS
నెమలిపురి ప్రవీణకుమార్ ...ప్రతివాది/రెస్పాండెంట్
To,
నెమలిపురి ప్రవీణకుమార్ S/o రాంప్రసాద్, కాంట్రాక్టర్ R/o గణేశ్ అపార్ట్‌మెంట్స్, అమరావతి ప్లాట్స్, చెంచుపేట, తెనాలి.

పై నెంబరు దావాలోని వాది మీరు వ్రాసి ఇచ్చిన రెండు ప్రోనోట్ల (A&B) తాలూకూ బాకీ వసూలు నిమిత్తము పైకోర్టులో పై నెంబరున దావా దాఖలు చేయగా ఎన్ని సార్లు సమన్లు పంపిననూ మీరు Evade చేయుచున్నందున పైకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. పై నెంబరు దావాను మీకు సమన్లు నిమిత్తం ది.30-01-2023 వ తేదికి వాయిదాను వేసినారు కనుక ది.30-01-2023వ తేదిన ఉదయం 10.30ని॥లకు పైకోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గానీ, ప్లిడరు గారి ద్వారా గానీ హాజరై మీ ఆక్షపణలు తెలుపుకొన వలసినది. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

వాయిదా తేది: 30-01-2023

కోగంటీ శివశంకర్‌రావు
పిటిషనర్ వాది తరుపు అడ్వకేటు,
తెనాలి
సెల్: 9701997724

ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ రవి శంకర్ రెడ్డి

నిర్ణీత గడువులోగా ఫిర్యాదులు పరిష్కరించాలి

ప్రజాశక్తి-నరసరావుపేట

స్పందన కార్యక్రమంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కషి పోలీసులు కృషి చేయాలని పల్నాడు జిల్లా ఎస్పి వై.రవిశంకర్‌రెడ్డి పోలీసులను ఆదేశించారు. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమ వారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. వివిధ సమస్యలకు సంబంధించి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికారులకు ఆదేశించారు. నిర్ణీత గడువులోగా ఆయా ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. ఎస్పీతో పాటు డిఎస్పీలు విజయభాస్కర రావు, జయరాం ప్రసాద్,రవిచంద్ర,సీఐ సుభాషిణి,ఎస్సైలు పాల్గొన్నారు.

భర్త నుండి ప్రాణహాని ఉంది..

తన భర్త మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని తన అడ్డు తొలగించుకోవాలని చూస్తున్నారని, భర్త నుండి తనకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని కోరు తూ గురజాలకు చెందిన గంధం నరసమ్మ తన భర్త కొండ లుపై ఎస్పీకి ఫిర్యాదు చేశారు. మద్యం సేవించి తనపై దాడి చేస్తున్నాడని, గురజాల పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని చెప్పింది. భర్త చిత్రహింసలు భరిం చలేక వెల్దుర్తి మండలం ఎర్రబాలెంలో ని తన తల్లిదండ్రుల వద్దకు కుమార్తె, కుమారుడితో కలిసి ఉంటున్నట్లు తెలిపింది. కుటుంబ పోషణ భారంగా ఉందని, తనకు న్యాయం చేయాలని కోరారు.

భర్త మృతిపై అనుమానం..

మూడు నెలల క్రితం విద్యుత్ షాక్ తో తన భర్త పేరం వెంకటరెడ్డి మృతిపై అనుమానం ఉందంటే కేసు నమోదు చేసిన పోలీసులు పట్టించుకోవడం లేదని మాచర్ల పట్టణానికి చెందిన ఆయన భార్య పేరం అరుణ ఫిర్యాదు చేశారు. తన భర్తను విద్యుత్ సంబంధిత పనులకు తీసుకెళ్లిన హెల్పర్ చేకూరి మహేంద్రాచారి, తన భర్త వద్ద అప్పుగా డబ్బులు తీసుకున్న చల్లా నరసింహారావులపై అనుమానం ఉంద న్నారు. రూ.25 లక్షల నగదును నరసింహారావు తీసుకున్నా రని, ఇందుకు సంబంధించి నోటు, చెక్కులు ఇవ్వాలని బెదిరింపులకు పాల్పడుతున్నాడని చెప్పారు. డబ్బులు అడిగితే నీ భర్తకు పట్టిన గతే నీకు పడుతుందని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

వైసిపి నాయకుడు బెదిరిస్తున్నారు

తన పొలాన్ని అమ్మకపోతే చంపేస్తామని చిలకలూరిపేట మండలం మురికిపూడికి చెందిన గ్రామ వైసిపి నాయకుడు ఆరుమళ్ల వెంకట శివ బెదిరింపులకు పాల్పడుతున్నారని అదే పార్టీకి చెందిన గ్రామ ప్రెసిడెంట్ జమ్మలమడుగు ఆదిబాబు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. దీనిపై చిలకలూరి పేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన పోలీసుల అరెస్టు చేయలేదని తెలిపారు. తమ వ్యవసాయ భూమికి సమీపంలో గ్రానైట్ నిక్షేపాల పేరుతో మైనింగ్ జరుపు తున్నారని, తమ భూమిని కూడా బెదిరింపులకు పాల్పడి కొనుగోలు చేయాలని చూస్తున్నారని న్యాయం చేయాలని వేడుకున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం వీడాలి..

- జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి
- స్పందనకు 153 ఫిర్యాదులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ శివశంకర్

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు జాప్యం వీడి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి ఆదేశించారు. కలెక్టరేట్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్పందన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సోమవారం ప్రజల నుంచి సమస్యలను స్వీకరించారు. ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం వరకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి తమ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌కు విన్నవించారు. ప్రజా సమస్యలను సావధానం గా విన్న జిల్లా కలెక్టర్ , జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, డి.ఆర్.ఓ వినాయకం లు సంబంధిత జిల్లా అధికారులకు పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. మొత్తం 153 మంది తమ సమస్యలను పరిష్కారం కోసం వచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి వచ్చిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వికలాంగులకు సదరం ధృవీకరణ పత్రాలను అందజేశారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన వారికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లా కమిటి నిర్వాహకులు ఉచిత భోజన వసతులను కల్పించారు. ఈ సందర్భంగా దాతలను కలెక్టర్ అభినందించి ..సత్కరించారు. కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా, రెవెన్యూ, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్ యానాదులకు న్యాయం చేయండి

బొల్లాపల్లి మండలం గాంధీనగర్ సంఘం గ్రామ యానాదుల సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన యానాదులు ప్రజా సం ఘాల ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. యాభై ఏళ్ల క్రితం ప్రభుత్వం కేటాయించిన 600 ఎకరాల భూమిని పేదలైన యానాదులకు కేటాయించి ఒంగోలు కెనాల్ నిర్మాణం కోసం 400 ఎకరాలు ప్రభుత్వం తీసుకోవడం జరిగిందన్నారు. మిగిలిన భూమిని స్థానికంగా రాజకీయ పలుకుబడి కలిగిన వ్యక్తులు ఆక్రమించడంతో వారు పూర్తిగా నిర్వాసితులయ్యారని,న్యాయ చేయాలని కోరారు. రామకృష్ణ, షేక్ మస్తాన్ వలి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ప్రసన్న కుమార్,పిడిఎం నాయకులు నల్లపాటి రామారావు, సియాసి నాయకులు శిఖరం చిన్న మరియు రెడ్డి, యానాది కో-ఆపరేటివ్ సొసైటీ నాయకులు తుపాకుల పులి రాజు, బొజ్జ సుందర్రావు పాల్గొన్నారు.

108 సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి

108 లో ఉద్యో గులుగా పనిచేస్తున్న ఈ. ఎమ్.టి, పైలట్లను వైద్య ఆరోగ్యశాఖలో కాం ట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం అంద జేశారు. శ్రామిక మహిళ సమన్వయ కమిటీ కన్వీనర్ శివ కుమారి, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్. ఆంజనేయులు నాయక్, మండల అధ్యక్ష, కార్యదర్శులు సిలార్ మసూద్, మస్తాన్ రెడ్డి మస్తాన్ వలీలు మాట్లాడుతూ 108 ఉద్యోగులకు సర్వీస్‌ని అను సరించి వెయిటేజ్ మార్కులు ఇవ్వాలని, ప్రభుత్వ చెల్లిం పుల తో నిమిత్తం లేకుండా ప్రతి నెల 1వ తేదీన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

కార్మికులకు గుర్తింపు కార్డులివ్వాలి..

భవన, నిర్మాణ కార్మి కులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పల్నాడు జిల్లా సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు కలె క్టర్‌కు వినతిపత్రం అంద జేశారు. సంఘం జిల్లా అధ్యక్షులు అవ్వరు ప్రసాదరావు మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో 5,000 మంది కార్మికులు గుర్తింపు కార్డు లేక ఇబ్బంది పడుతున్నారని, గతంలో సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా డిసెంబర్ 10వ తేదీ మానవ హక్కుల దినోత్సవం రోజున ఇప్పిస్తానని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న భవన, నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం, సిఐటియు నాయకులు, కొమ్ముల సురేష్, రామిశెట్టి ఆంజనేయులు, చల్ల ఏసయ్య, షేక్. హిమాంస, కోటిరెడ్డి ,మస్తాన్‌వలి పాల్గొన్నారు.

ఉద్యోగం నుంచి తొలగించాలని చూస్తున్నారు..

నూజెండ్ల మండలం మూర్తిజయపురం గ్రామా నికి చెందిన ఆశ కార్యకర్త శీలం సరోజిని తనపై గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకులు కొం దరు కక్ష కట్టి ఉద్యోగం నుంచి తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని, విధులు నిర్వహించకుండా చేస్తున్నారని ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు. 2008 నుండి గ్రామంలో ఆశ వర్కర్ గా విధులు సక్రమంగా నిర్వహిస్తున్నానని, పధ్నాలుగేళ్లగా తనపై ఎటువంటి ఆరోపణలు లేవని చెప్పారు. పేద కుటుంబానికి చెందిన తాను ఈ ఉద్యోగం పై ఆధారపడి జీవిస్తున్నామని, ముగ్గురు ఆడపిల్లలని తెలిపింది. నవం బర్ నుండి తనకు జీతం ఇవ్వటం లేదని, జీతం పెంచడంతోపాటు తన విధులకు ఆటంకం కలిగించ కుండా చూడాలని కోరారు. ఈ సమస్యను పరిష్కరించాల్సిందిగా డిఎం అండ్‌హెచ్‌ఓ శోభారాణిని కలెక్టర్ ఆదేశించారు.

ఎస్ఆర్‌కెటి కాలనీవాసులకు మంచినీరు ఇవ్వాలి..

నరసరావుపేట పట్టణంలోని ఎస్ఆర్‌కెటి కాలనీ వాసులకు మంచి నీరు సరఫరా చేయాలని నరసరావుపేట టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు కలెక్టర్‌ను కలిసి విన్నవించారు. కాలనీలో 18 లైన్లు ఉండగా మంచినీటి సరఫరా లేదని తెలిపారు. టిడ్కో గృహాల లబ్ధిదారుల జాబితా మున్సిపల్ కమిషనర్ మారి నప్పుడల్లా మారుతోందని ఫిర్యాదు చేశారు. అర్హులైన లబ్ధిదారులందరికీ టిడ్కో ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హత్యకు గురైన ఇబ్రహీం కుటుంబానికి ప్రకటించిన విధంగా రూ.25 లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

తమ్ముళ్లే మోసం చేయాలని చూస్తున్నారు..

తండ్రి నుండి తనకు వారసత్వంగా రావాల్సిన ఆస్తిని పంచుకునే విషయంలో సొంత తమ్ముళ్లే మోసం చేశారని, తనకు న్యాయంగా రావాల్సి ఒక ఎకరం తన పేరిట రాయకుండా , వికలాంగుడినని కూడా చూడకుండా అన్యాయం చేయాలని చూస్తున్నారని వినుకొండ మండలం అందుగుల కొత్తపాలెం గ్రామానికి చెందిన బత్తుల శ్రీనివాసరావు ప్రసన్నలక్ష్మి దంపతులు ఎస్పీకు ఫిర్యాదు చేశారు. వినుకొండ పోలీసులకు ఫిర్యాదు చేసిన తమకు న్యాయం జరగలేదని పేర్కొన్నారు. తండ్రి మృతి చెందేటప్పుడు కొంత నగదు కూడా ఉందని, అందులో కూడా తనకు రావాల్సిన వాటా ఇవ్వలేదని విచారణ జరిపి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

అదనపు కట్నం కోసం వేధింపులు..

అదనపు కట్నం కోసం అత్తింటి వారు, ఆడపడుచులు వేధింపులకు పాల్పడుతున్నారని భర్త అనిల్ కుమార్ వేధింపులు తాళలేక పోతున్నానని భార్య రేటూరి భూలక్ష్మి ఎస్పీకు ఫిర్యాదు చేశారు. అమరావతి మండలం పెద్ద మొద్దురులో ఇద్దరు కుమార్తెలతో కలిసి తల్లిదండ్రుల వద్ద తలదాచుకుంటున్నట్లు పేర్కొంది. తన భర్త వెంగళాయ పాలెంలో మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని తనను పిల్లలను నిర్లక్ష్యం చేస్తున్నాడని తెలిపింది. రెండు నెలల క్రితం అమరావతి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని, జాగ్రత్తగా చూసుకోవాలని అత్తింటి వారికి చెప్పి పంపించినా ఎటువంటి మార్పు లేదని పేర్కొంది. న్యాయం జరగకపోవడంతో ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తున్నట్లు వివరించింది.

ఇళ్ళు ఖాళీ చేయాలని దాడి..

తమ పక్క పోర్షన్ లో అద్దెకు ఉంటున్న వెంకయ్య అలియాస్ బుల్లోడు, తాము ఉండే ఇంటిని ఖాళీ చేయించి అతని బంధువులకు ఇప్పించాలన్న వంకతో తమపై దాడి చేశారని చిలకలూరిపేట వెంకటాచారి నగర్ కు చెందిన షేక్ ఆశాబి ఎస్పీకు ఫిర్యాదు చేశారు. మద్యం సేవించిన బుల్లోడు ఈ నెల 17 న ఇంట్లో నిద్రపోతున్న సమయంలో తనను, తన భర్తను తీవ్రంగా కొట్టి గాయపరిచాడని, పోలీసులకు ఫిర్యాదు చేసినా నిందితుడిని అరెస్ట్ చేయలేదని తెలిపారు. అతని నుండి తమకు ప్రాణహాని ఉందని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు.

ఇల్లు రాయించుకుని బయటకు గెంటేశారు..

కొడుకు సుబ్బారావు, కోడలు తిరుపతమ్మలు కొట్టి ఉన్న ఇల్లు రాయించు కొని ఇంటి నుండి తనను బయటకు గెంటేశారని చిలకలూరి పేటకు చెందిన గోపిదేశీ కోటేశ్వరమ్మ ఎస్పీకు ఫిర్యాదు చేశారు. గుడిలో ప్రసాదం తింటూ జీవనం గడుపుతున్నానని, చిలకలూరిపేట పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని తనకు న్యాయం చేయాలని కోరారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు బొల్లవరం జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులు

ప్రజాశక్తి-ముప్పాళ్ల

ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి టెన్నికాయిట్ ఎంపిక పోటీల్లో అండర్-14,అండర్-17 విభాగాలలో బొల్లవరం జిల్లా పరిషత్ పాఠశాల నుంచి ఐదుగురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల పిడి పి. తిరుపతిరావు తెలిపారు. ఈ నెల 28వ తేదీన ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి వీరు ప్రాతినిధ్యం వహించనున్నట్లు చెప్పారు. ఎంపికైన విద్యార్థులకు సర్పంచ్ పూజిత శివరామిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యా యులు సాంబశివరావు, ఉపాధ్యాయులు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

వికలాంగుల కోసం....

నేలమీద కూర్చుని సమస్యను విన్న కలెక్టర్ - స్పందనకు 167 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు :స్పందనలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలు పరిష్కరించిన తరువాత రీఓపెన్ అయితే సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజాసమస్యల పరిష్కార వేదిక (స్పందన)లో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, జేసీ జి.రాజకుమారి, డిప్యూటీ కలెక్టర్ లలిత, డిఆర్ఓ కె.చంద్రశేఖరరావు జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ సమస్యలపై 167 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా వినతి పత్రం ఇవ్వడానికి వచ్చిన వికలాంగుతో కలెక్టర్ కిందకూర్చిని వారి సమస్యలను ఆలకించారు. ఈ సందర్భంగా తొలుత కలెక్టర్ అధికారులతో స్పందన అర్జీలపై, గణతంత్ర దినోత్సవం, నేషనల్ ఓటర్స్ డే, కోర్టు కేసుల పరిష్కారంపై సమీక్షించారు. స్పందన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించని అధికారులపై చర్యలుంటాయని హెచ్చరించారు. స్పందన ఫిర్యాదులు, కోర్టు కేసులు, రీ సర్వే, పాఠశాలల నాడు-నేడు, గ్రామ/వార్డు సచివాలయాలు, హౌసింగ్, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై సమస్యల పరిష్కారానికి కమాండ్ కంట్రోల్ అండ్ కోఆర్డినేషన్ కమిటీని కలక్టరేట్‌లో ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జనవరి 25న నేషనల్ ఓటర్స్ డే, నేషనల్ టూరిజం డే సందర్భంగా జిల్లా స్థాయిలో ర్యాలీలు, సమావేశాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, డ్వామా పీడీ యుగంధర్ కుమార్, మెప్మా పీడీ వెంకట నారాయణ, హౌసింగ్ పీడీ సాయినాథ కుమార్ పాల్గొన్నారు.

వికలాంగుల నుండి సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్

రహదారి పక్కనే భయంతో జీవనం..

జాతీయ రహదారి, తక్కెళ్లపాడు అడ్డరోడ్డు వద్ద రోడ్డు మార్జిన్‌లో జీవిస్తున్న నిరుపేదలకు ప్రత్యామ్నాయ స్థలాలు చూపించాలని కోరుతూ బాధితులు సోమవారం స్పందనలో అర్జీ అందచేశారు. గత 30 సంవత్సరాలకు పైగా రోడ్డు మార్జిలో సుమారు 120 కుటుంబాలు జీవిస్తున్నామని తెలిపారు. రోడ్డు పక్కనే గుడిసెలు వేసుకొని ఉండటం వల్ల ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఎప్పుడూ ఆందోళనతో గడుపుతున్నామన్నారు. గతంలో మండల కార్యాలయానికి, గ్రీవెన్స్‌లో అర్జీలు అందచేసినా సమస్య పరిష్కారం కాలేదని వివరించారు. వాహనాల శబ్దాలతో, రాత్రి వేళ ఏంజరుగుతుందోనని భయంతో బ్రకుతున్నామన్నారు. కావున తమకు ప్రత్యామ్నాయ స్థలాలు చూపించాలని విజ్ఞప్తి చేశారు. బాధితులకు సిపియం నాయకులు నన్నపనేని శివాజీ మద్దతు పలికారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, దీర్ఘకాలంగా ఉన్న ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో బాధితులు వర్దమ్మ, చందు, వెంకటేశ్వరమ్మ, తిరుపతమ్మ, వెంకమ్మ, పార్వతి, రమణ, శ్రీను, బీమయయ, కాళిదాసు, సిఐటియు నాయకులు బి.ముత్యాలరావు, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తన కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలి..

కుటుంబానికి ఆధారంగా ఉన్న తన భార్య హత్యతో తాము కుటుంబ పోషణ కష్టంగా ఉందని, తమకు ఉద్యోగం, ఆర్థిక సాయం అందించాలని చేబ్రోలు మండలం, వేజండ్ల గ్రామానికి చెందిన పేరుతొరటి అంకమ్మరావు స్పందనలో అర్జీ అందచేశారు. తన భార్య శివకుమారి 2022లో ఆటోడ్రైవర్ చేతిలో హత్యకు గురైందని, తాను మూగ, చెవుడుతో ఇబ్బంది పడుతున్నాని చెప్పారు. తనకు ఇద్దరు ఆడపిల్లలని, తన భార్య ఉన్నప్పుడు కూలి పనులు చేసి కుటుంబానికి ఆదారంగా ఉండేదని తెలిపారు. భార్య మృతితో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామని వివరించారు. కావున తమ కుటుంబ పోషణకు తగిన మార్గం చూపించాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో బాధిత కుటుంబ సభ్యులతో పాటు రజక జనసేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీని వాస రావు, నాయి బ్రాహ్మణ జెఏసి అధ్యక్షులు తాటికొండ నరసింహారావు, బహుజన మహాసభ నాయకులు జిఆర్ భగత్‌సింగ్ పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇళ్లపట్టాలివ్వాలి

ఏడువేల మందికి ఇచ్చిన హామీని నెరవేర్చాలి : తాడేపల్లి ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు

ప్రజాశక్తి-తాడేపల్లి : తాడేపల్లిలో ఏడు వేల మందికి తెల్ల కాగితాలు ఇచ్చి ఇళ్ల స్థలాలు ఇస్తామన్న పేదలకు, ఇళ్ల స్థలాలు, పట్టాలు ఇస్తారా ఇవ్వరా తేల్చి చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తాడేపల్లిలో ఇటీవల సిపిఎం బృందాలు సర్వే చేసి తమ దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం తాడేపల్లి మున్సిపల్ జోనల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ నాయకులు వేముల దుర్గారావు అధ్యక్షత సభలో రామారావు మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పేరుతో తాడేపల్లిలో తొలగించిన ఇళ్లు, షాపులు కోల్పోయిన బాధితులకు న్యాయం చేయాలని కోరారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేటికీ అమలు జరగలేదని, పేదల నివాస ప్రాంతాల్లో పారిశుధ్యం అధ్వానంగా తయారై దుర్భర పరిస్థితులు నెలకొన్నాయని, తాము గమనించామని చెప్పారు. పేదలకు కేటాయించిన కొన్ని ప్రాంతాల్లో పందులతో సావాసం చేయాల్సి వస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెరుగుతున్న పట్టణానికి అనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల రానున్న కాలంలో తాడేపల్లిని మురుగు ముంచెత్తనుందా అనే అనుమానం సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు వ్యక్తం చేశారు. ఎస్సీ కాలనీలో బడుగులకు రెండు వందల యూనిట్లు ఉచిత కరెంట్ పథకం అమలు చేయకపోగా రూ.500 నుంచి రూ.800 బిల్లులు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిశ్రమలు, సినిమాహాళ్ల నిర్వాహకుల వద్ద వసూలు చేయాల్సిన విద్యుత్ ఛార్జీలు పేదల దగ్గర వసూలు చేయడం క్షంతవ్యం కాదన్నారు. ప్రస్తుతం తాడేపల్లి పట్టణానికి పెరిగిన జనాభాకు అనుగుణంగా 6 ఎంఎల్‌డి మంచినీటి సరఫరా కావాల్సి ఉండగా 3 ఎంఎల్‌డి నీరు మాత్రమే సరఫరా అవుతోందని చెప్పారు. గతంలో మంచినీటి పథకం కోసం డిపిఆర్ తయారీకి రూ.50 లక్షలు ఖర్చు పెట్టిన సొమ్ము బూడిదలో పోసిన పన్నీరైందని,సంవత్సరాల గడచినా ఆ పథకం ఏమైందో తెలీలేదని విమర్శించారు. జిల్లాలో 69 వేల మందికి జగనన్న కాలనీల్లో ఇళ్లు నిర్మిస్తామని చెబుతున్న ప్రభుత్వం, క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలిస్తే ఆ పరిస్థితి లేదన్నారు. నాలుగు వేల ఇళ్లు కూడా పూర్తి కాలేదని తమ పరిశీలనలో తేలిందన్నారు. ఈ పథకం కింద ప్రభుత్వం ఇచ్చే రూ.1.89వేలు పునాదులకు కూడి సరిపోవడం లేదని బాధితులు తమతో చెప్పారని అన్నారు. జగనన్న ఒక్కో ఇంటికి రూ.5 లక్షలు ఇవ్వాలని సిపిఎం డిమాండ్ చేస్తోందన్నారు. సామాజిక పింఛన్ దారులకు నోటీసులు ఇవ్వడం సరైంది కాదన్నారు. తాడేపల్లి రూరల్ కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆచరణ కాని హామీలు ఇవ్వడం పాలకులకు అలవాటుగా మారిందని విమర్శించారు. గతంలో రైల్వేస్థలంలో 410 ఇళ్లు తొలగిస్తే వాళ్లకు న్యాయం చేయలేని పాలకవర్గాలు నేడు మాయమాటలు చెప్పి మళ్లీ ప్రజల ముందుకు వస్తున్నారని ధ్వజమెత్తారు. తాడేపల్లి రూరల్ గ్రామాల్లో కూడా 2,200 మందికి హామీ పత్రాలు ఇచ్చి సరిపెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఎం పట్టణ కార్యదర్శి సభ్యులు కె.కరుణాకర్‌రావు, కె.ఉషారాణి, ఎస్.ముత్యాలరావు, బాధితులు మాట్లాడారు. కార్యక్రమంలో తాడేపల్లి మాజీ సర్పంచ్ దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి, కె.మేరి, డి.వి. భాస్కర్‌రెడ్డి, పి.గిరిజ, వై.బర్నబాస్, వి.శాస్త్రి, కె.ప్రభాకర్, బేబి పాల్గొన్నారు.

తాడేపల్లి ధర్నాలో మాట్లాడుతున్న వెంకటరెడ్డి

కొప్పరావూరు కాలనీలో మాట్లాడుతున్న సిపిఎం బృందం

కొప్పరావూరులో సిపిఎం బృందం పర్యటన

ప్రజాశక్తి - మంగళగిరి : జగనన్న కాలనీలలోని ఇంటి నిర్మాణానికి కనీసం రూ.5 లక్షలు మంజూరు చేయాలని సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు కోరారు. సోమవారం పెదకాకాని మండలం కొప్పురావూరు గ్రామంలో జగనన్న కాలనీకి కేటాయించిన స్థలాలను సిపిఎం మండలం కార్యదర్శి నన్నపనేని శివాజీ, నాయకులు కె రాఘవయ్యలతో కలసి పరిశీలించారు. 52 మంది పేదలకు ఇళ్ళ స్థలాలు కేటాయించగా కేవలం ఒక్క ఇంటి నిర్మాణం కూడా ప్రారంభం కాలేదని, విద్యుత్ స్థంభాలు వేసినా, నీటి వసతి, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లేదని, ప్రభుత్వం కేటాయించిన రూ.1 లక్షా 80 వేల రూపాయలు బేస్‌మట్టానికి కూడా చాలవని, ఇనుము, సిమెంట్, ఇసుక, ఇతర మెటీరియల్ ధరలు పెరిగిన నేపథ్యంలో కేటాయింపులు పెంచాలన్నారు.

సిపియం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ 2005న నిర్మించిన ఇందిరమ్మ కాలనీకి సంబంధించి ఇళ్ళ పట్టాలు రెవెన్యూ అధికారుల వద్దే ఉన్నాయని, వాటిని పేదలకు వెంటనే ఇవ్వాలని, పేదలకు ఇచ్చిన రుణాలు రద్దు చేయాలని కోరారు. పెదకాకాని మండలంలో ప్రభుత్వ భూముల్లో ఇళ్ళు వేసుకొని నివాసముంటున్న పేదలకు ఇళ్ళ పట్టాలు ఇవ్వాలని, కాలనీలకు మౌళిక వసతులు కల్పించాలని కోరారు.

మున్సిపల్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి మంగళగిరి

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు సోమవారం ధర్నా నిర్వహించారు. ధర్నాలో ఎంటిఎంసి యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ చంగయ్య మాట్లాడారు. మున్సిపల్ కార్మికుల ఫేస్ రీడింగ్ అటెండెన్స్ రద్దు చేసి, సచివాలయాల కార్యదర్శుల ద్వారా హాజరు నమోదు చేయాలని, పెండింగ్‌లో ఉన్న యూనిఫాం, చెప్పులు, సబ్బులు, నూనెలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్లాప్ ఆటో డ్రైవర్లకు ఇఎస్ఐ, ఇపిఎఫ్ అమలు చేయాలని, పెండింగ్ బకాయిలు జమచేయాలని, నగర విస్తరణకు అనుగుణ:గా కార్మికుల సంఖ్య పెంచాలని, ఇపిఎఫ్ నాలుగు అకౌంట్‌లను ఒక్క అకౌంట్ కిందకు మార్చాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పేరం పూర్ణచంద్రరావు, దుపాటి శివశంకర్, ఉపాధ్యక్షులు కటారి శ్రీనివాసరావు, కురగంటి యేసు, కటారి ఆంజనేయులు, సాధారబోయిన నాగేశ్వరావు, బంగారు జ్యోతి, దళాయి అంజమ్మ, కేసం దేవమాత తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు ఇళ్ల పట్టాలివ్వాలని వినతి

ప్రజాశక్తి- మంగళగిరి రూరల్

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళగిరి రూరల్ మండలం నూతక్కి గ్రామంలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ సచివాలయంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం రాష్ట్ర ప్రభుత్వం మంగళగిరి మండలంలో ఇళ్ల స్థలాలు లేని 3వేల మందికి హామీ పత్రాలు ఇచ్చిందని ఇంత వరకూ స్థలం చూపలేదన్నారు. పేదలకు సొంత ఇంటి కల సహకారం చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారని ఆ వాగ్దానం ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రంలో జగనన్న కాలనీలను ఏర్పాటు చేసిన ప్రభుత్వం మరి మంగళగిరి నియోజకవర్గంలో ప్రత్యేకించి మంగళగిరి కార్పొరేషన్ లో పేద ప్రజలు ఏం పాపం చేశారని వారికి ఇళ్ల స్థలాలు గాని , జగనన్న కాలనీ ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. వారికి కూడా ఇళ్ల స్థలాలుపంపిణీ చేయాలని అప్పారావు డిమాండ్ చేశారు. లేనిచో ఇళ్ల స్థలాలు పంపిణీ చేసేవరకు ఆందోళన చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం మంగళగిరి మండలం నాయకులు వల్లూరి భారతి నాయకులు సుబ్బారెడ్డి, ఈ .సీతామహాలక్ష్మి , గోపి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- దుగ్గిరాల :వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం చిలురువూరు ఈమని గ్రామ సచివాలయ కార్యదర్శులకి వినతిపత్రం ఇచ్చారు. ఈసందర్భంగా మండల కార్యదర్శి జెట్టి బాలరాజు మాట్లాడుతూ జగనన్న కాలనీలు సర్వేలో అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయన్నారు. ప్రభుత్వం రూ 5 లక్షలు ఇవ్వాలని కోరారు. వలసలు నివారించేందుకు తీసుకువచ్చిన ఉపాధి హామీ పథకం పటిష్టంగా అమలు కావడం లేదు ఉపాధి హామీ పథకం ద్వారా రెండు వందలరోజులు పని రూ600 లువేతనం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జి. బాలచంద్రుడు టి. రామారావు వి. సాంబశివరావు కె. కోటయ్య సుబ్బారావు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

ఎంపిని కలిసిన జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ చైర్మన్

ప్రజాశక్తి-నరసరావుపేట

నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలును పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ చైర్మన్‌గా నియమితులైన మిట్టపల్లి రమేష్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పట్టణంలోని పార్టీ కార్యా లయంలో ఎంపిని కలిసిన ఆయ నకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఏర్పడ్డ పల్నాడు జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్ళేలా కృషి చేయాలని రమేష్‌కు ఆయన సూచించారు.

అగ్రహార భూములకు సర్వే

ప్రజాశక్తి-నూజెండ్ల

మండలంలోని గాంధీ నగరంలో అగ్రహార భూము లకు నిర్వహించిన సర్వే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనాం, అగ్రహారం భూములను సాగుచేసుకుంటున్న రైతులకు హక్కు కల్పించేందుకు ఎంతో కృషి చేస్తున్నట్టు చెప్పారు. 'మీ భూమిపై మీకు హక్కు' కల్పించేందుకు ఎంత దూరం వెళతానని, ఈ హక్కుని రైతులకు కల్పిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో రీసర్వే జరిగే సమయంలో రైతు లందరూ అందుబాటులో ఉండాలని, రీసర్వేకు సహకరించా ల్సిందిగా కోరారు.

చౌహాన్ దంపతులు .. మ్యూజియం సందర్శన

ప్రజాశక్తి-అమరావతి

బౌద్ధ స్థలాల సందర్శనలో భాగంగా సోమవారం అమ రావతి మ్యూజియం, మహా స్తూపాన్ని ఆల్ ఇండియా యూని వర్సిటీల చైర్మన్ విఎస్ చౌహాన్ కుటుంబ సమేతంగా సందర్శించారు. మ్యూజియం ఇన్‌ఛార్జి చిన్నబాబు, నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ శివరాం ప్రసాద్, వైస్ చాన్సలర్ కెఆర్‌ఎస్‌ఎస్ రావులు ఇక్కడి విశేషాలు, చరిత్ర గురించి వివరించారు.

ఎంటియు-1156 రకం ఎకరానికి 33 బస్తాలు

ప్రజాశక్తి-నూజెండ్ల

మండలంలోని రెవిన్యూ గ్రామం వి.అప్పా పురంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వరి పంట కోత ప్రయోగాలు సోమ వారం నిర్వహించారు. రైతు చింతలపూడి నాసర్ రెడ్డి పొలంలో ఎంటియు- 1156 రకం ఎకరానికి 33 బస్తాలు దిగుబడి వస్తుందని అంచనా వేశామని గ్రామ వ్యవసాయ సహాయకులు పి.అశోక్ తెలిపారు.

లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే చర్యలు

ప్రజాశక్తి-కారంపూడి: రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా పోలీసుశాఖ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్లో ఆటో డ్రైవర్ లతో సోమవారం కారంపూడి సిఐ దార్ల. జయకుమార్,ఎస్ఐ ఎం.రామాంజనేయులు సమావేశం నిర్వహించారు. సిఐ, ఎస్ఐ మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవని, లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు.

జాతీయభద్రతా వారోత్సవాల సందర్భంగా పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తదితరులు

వేగం కన్నా క్షేమం ముఖ్యం

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

ప్రతి ఒక్క వాహనదారుడు వేగం కన్నా క్షేమంగా ఇంటికి చేరడమే ముఖ్యంగా భావించి ట్రాఫిక్ నిబంధ నలు పాటించాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ సూచించారు. సోమవారం నరసరావుపేటలోని ఎస్,ఎస్,ఎన్. కళాశాల లలిత కళావేదిక లో జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలలో భాగంగా పల్నాడు జిల్లా రవాణా శాఖ అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా రవాణా శాఖ అధికారి పరంధామ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్, ఎమ్మెల్యే గోపిరెడ్డిలు ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. నిబంధనలు పాటించేలా వాహనదారులకు అధికారులు మరింత అవగాహన కల్పించాలని ఆదేశించారు. అతిథులు జిల్లా అభివృద్ధి చైర్మన్ చుక్కపల్లి రమేష్, వాహన ధారులకు అవగాహన కల్పిం చారు. అనంతరం రహదారి భద్రతా వారోత్సవాల ఆవశ్యకతపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. అనంతరం ఇప్పటివరకు వాహనాలను నడుపుతూ ఒక్క ప్రమాదం జరగకుండా చూస్తున్న పలువురు డ్రైవర్లను సత్కరించారు. కార్యక్రమానికి హాజరైన వారితో ప్రమాదాల నివారణకు కట్టుబడి ఉంటామంటూ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారులు, డ్రైవర్లు,వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఒంగోలు జాతి ఎద్దులు రైతుల బంధువులు

. ప్రజాశక్తి-నరసరావుపేట

ప్రపంచంలో మరెక్కడా ఒంగోలు జాతి వంటి అపురూప లక్షణాలున్న జాతి పశువుల ఇంత వరకు లభించలేదని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట, సత్తెనపల్లి రోడ్డులోని జిల్లా క్రీడా ప్రాంగణంలో ఆదివారం ప్రారంభమైన గోపిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి మెమోరియల్ జాతీయస్థాయి ఒంగోలు ఎడ్ల బల ప్రదర్శన పోటీలలో భాగంగా సోమవారం రెండు పళ్ళ విభాగంలో బల ప్రదర్శన పోటీలు జరిగాయి. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆహ్వానం మేరకు పోటీలను ప్రారంభించేందుకు కలెక్టర్ శివ శంకర్, ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఆదివారం పాల పళ్ళ విభాగంలో బల ప్రదర్శన చాటిన 28 జతలలో ప్రతిభ చాటిన మొదటి 10 ఎడ్ల జతల యజమానులకు నగదు బహుమతి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయం చేయడంలో ఒంగోలు జాతి గిత్తలు మంచి పేరు సంపాదించడంతో వేల సంవత్సరాలుగా ఒంగోలు జాతి ఎద్దులు రైతుల బంధువులుగా మారిపోయాయన్నారు. సోమవారం జరిగిన రెండు పళ్ళ విభాగంలో వివిధ ప్రాంతాలకు చెందిన 18 జతల ఎడ్లు బల ప్రదర్శనలో తలపడగా, బాపట్ల జిల్లా మండల కేంద్రం మార్టూరు,పల్నాడు జిల్లా మాచవరం మండలం పిన్నెల్లికి చెందిన రిహాన ఎడ్ల జత నిర్ణీత సమయంలో 3704 అడుగులు మేర లాగి ప్రథమ స్థానం, నంద్యాల జిల్లా ఉయ్యాలవాడకు చెందిన ఒగురుచిన్న సుబ్బారాయుడు ఎడ్ల జత 3600 అడుగులు లాగి ద్వితీయ స్థానం, గుంటూరు జిల్లా పొన్నూరు మండలం గోళ్ళమూడిపాడుకు చెందిన ఉప్పల లక్ష్మయ్య చౌదరి ఎడ్ల జత 3511 అడుగులు లాగి తృతీయ స్థానంలో నిలిచాయి. బల ప్రదర్శనలో తలపడ్డ ఒకటి నుంచి పది జతలకు నగదు బహుమతి పంపిణీ చేయగా, అన్ని జతలకు నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో జ్ఞాపికలను ,కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. యజమానులు ఘనంగా సన్మానించారు. ఈ పోటీలను తిలకించేందుకు రైతులు అధిక సంఖ్యలో వచ్చారు. కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఉచిత భోజన మంచినీటి వసతి ఏర్పాటు చేశారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న యూనియన్ నాయకులు

'ముఖహాజరు'నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

ప్రజాశక్తి-నరసరావుపేట

మున్సిపల్ కార్మికులకు ఉద్యోగులకు ముఖ హాజరు విధానాన్ని తక్షణమే నిలుపుదల చేయాలని విధానంలోనే హాజరు కొనసాగించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) నాయకులు స్థానిక పురపాలక సంఘం కార్యాలయం వద్ద సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి సిలార్ మసూద్ మాట్లాడుతూ అందరి మున్సిపల్ కార్మికుల వద్ద స్మార్ట్ ఫోన్ లు ఉండవని కొద్దిమందికి ఉన్నప్పటికీ సర్వర్ సమస్యలు పని ప్రాంతంలో అనేక సమస్యలు ఉంటాయని ఈ నేపథ్యంలోనే ముఖహాజరు విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ డి. రవీంద్రకు వినతిపత్రం అందజేశారు. నిరసనలో యూనియన్ నాయకులు నరసింహారావు, మల్లయ్య, నవీన్ కుమార్, బాబు, దేవదానం, జీవరత్నం, వీరకుమార్ పాల్గొన్నారు.

సబ్ ప్లాన్ కాల పరిమితి పెంపుపై హర్షం

ప్రజాశక్తి-అమరావతి : దళిత, గిరిజన, ప్రజా సంఘాల పోరాట ఫలితంగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కాలపరిమితి రాష్ట్ర ప్రభుత్వం పది సంవత్సరాలు పాటు పొడిగించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి అమరావతి మండలం దళిత, గిరిజన, ప్రజా సంఘాలు సోమవారం హర్షం వ్యక్తం చేశాయి.

నిర్మాణంలో ఉన్న వైద్య కళాశాల, ఆసుపత్రి నిర్మాణాని పరిశీలిస్తున్న మంత్రి రజిని, ఎమ్మెల్యే కాసు తదితరులు

మారుమూల గ్రామాల ప్రజల కోసమే మెడికల్ కాలేజ్

ప్రజాశక్తి- పిడుగురాళ్ల

పల్నాడులో అభివృద్ధి జరగలేదని చెబుతున్న నేతలకు మెడికల్ కాలేజీ నిర్మాణం చెంప పెట్టులాంటిదని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లిలో నిర్మాణంలో ఉన్న వైద్య కళాశాల, హాస్పటల్ నిర్మాణాన్ని ఆమె సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మారుమూల గ్రామాల ప్రజలకు వైద్యం అందించాలనే సంకల్పంతో సిఎం జగన్ ఆకాంక్షిస్తున్నారని, దానికి నిదర్శ నమే ఈ మెడికల్ కళాశాల నిర్మాణమన్నారు. ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ, మెడికల్ కాలేజీ నిర్మాణంతో పల్నాడు ప్రాంతానికి వైద్య సమస్య తీరనుందని అన్నారు. వచ్చే ఆగష్టు నాటికి రెండు బ్లాక్‌లు అందుబాటులోకి తెచ్చి, అందులో వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయించి వైద్య సేవలు అందేవిధంగా చూస్తామని అన్నారు. ఆగష్టులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేతుల మీదుగా వైద్యశాలను ప్రారంభించ నున్నట్లు చెప్పారు. ఎపి ఎంఎస్‌ఐడిసి ఎండి మురళీధర్‌రెడ్డి మాట్లాడుతూ, జూన్, జులై నాటికి మెడికల్ కాలేజీలో రెండు బ్లాక్‌లు అందుబాటులోకి తీసుకొ స్తామని, ఆ తర్వాత వైద్య సేవలు చేయించే విధంగా చూస్తామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. మండల కన్వీనర్ చల్లా పిచ్చిరెడ్డి, వైస్ ఎంపిపి జి.వెంకటేశ్వరరెడ్డి, మండల అభివృద్ధి కమిటి ఛైర్మన్ ఎం.వెంకటేశ్వరరెడ్డి, మెగా ఇంజనీరింగ్ ఎండి తదితరులు పాల్గొన్నారు.

దళితులను దగా చేసిన వైసిపి

మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

ప్రజాశక్తి-నరసరావుపేట

ఎస్సీ ఎస్టీల అభ్యున్నతికి కేటాయించిన సబ్ ప్లాన్ నిధులను వైసిపి ప్రభుత్వం దారి మళ్లించడం దుర్మార్గమని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. జిల్లా కేంద్రం నరసరావుపేట టిడిపి పార్లమెంట్ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీల అభ్యున్నతికి టిడిపి ప్రభుత్వం చట్ట బద్ధత ప్రకారం అందించిన 26 పథకాలను రద్దు చేసిన వైసిపి ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన ఎస్సీ ఎస్టీలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించడం లేదన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏపీలో ఎస్సీ, ఎస్టీలపై అట్రాసిటీ కేసులు పెట్టిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కిందన్నారు. సమావేశంలో ఎచ్ ఆర్ డి సభ్యులు వల్లెపు నాగేశ్వరరావు, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్దన్ బాబు, పల్నాడు జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, కార్యనిర్వాహక కార్య దర్శి కోసూరి వీరరాఘవులు, తదితరులు పాల్గొన్నారు

నీరు, పారిశుద్ధ్యంపై అవగాహన

ప్రజాశక్తి-రొంపిచర్ల

మండలంలో సుబ్బయ్యపాలెం గ్రామంలో సోమవారం జలజీవన్ మిషన్ ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు నీరు, పారిశుద్ధ్యం పై అవగాహన కలిగించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జలజీవన్ మిషన్ మండల కో-ఆర్డినేటర్ బాబూరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజలకు సురక్షితమైన మంచినీటిని కుళాయిల ద్వారా అందించేందుకు జలజీవన్ మిషన్ కషి చేస్తుందని అన్నారు. 2024 కల్లా ప్రతి రోజూ ప్రతి వ్యక్తికి 55 లీటర్ల సురక్షితమైన మంచినీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కషి చేస్తుందని, గ్రామస్తులు సురక్షితమైన నీటిని తాగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.

రైతులతో మాట్లాడుతున్న జొన్న శివశంకర్,తదితరులు

రెండోసారి భూ- రీ సర్వే చేయాలి

ప్రజాశక్తి -దుగ్గిరాల

రెండోసారి భూముల రీ-సర్వే చేసి మాకు న్యాయం చేకూర్చాలని దేవులపల్లి అగ్రహారం రైతులు తెలిపారు. సోమవారం మండలంలోని అగ్రహారంలో సందర్శించిన రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జొన్న శివశంకర్‌కు వారు వివరాలు తెలిపారు. కొన్ని ప్రాంతంలో రైతుల సమక్షంలో సర్వే జరగలేదని, పొలాల్లో రాళ్లు పాతారని, సర్వే తప్పులను సరిచేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జొన్న శివశంకర్ మాట్లాడుతూ సర్వే తప్పులను సరి చేసి డిపి అగ్రహారంలో సచివాలయం రైతు భరోసా కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ పర్యటనలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పీ.వీరస్వామి వి. సాంబశివరావు, బి. అమ్మిరెడ్డి పాల్గొన్నారు.

27న మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి- మేడికొండూరు.

మేడికొండూరు మండల సర్వసభ్య సమావేశం ఈనెల 27వ తారీకున జరపనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఎం శోభారాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత సమావేశంలో అభివృద్ధి పనులకు ˇంబంధించి తీసుకున్న టార్గెట్లు, వాటి పూర్తిస్థాయి వివరణతో మండల అధికారులు హాజరుకావాలని తెలిపారు. మండల నాయకులు, వివిధ శాఖల అధికారులు, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు నెంబర్లు తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు.

వర్శిటీలో 13,14వ తేదీల్లో జాతీయ సదస్సులు

ప్రజాశక్తి -ఎఎన్ యు

"జీవరసాయన శాస్త్రంలో సాంకేతిక అభివృద్ధి" అంశం పై జాతీయ స్థాయిలో ఫిబ్రవరి 13, 14వ తేదీల్లో ఆచార్యనాగార్జున విశ్వ విద్యాలయంలో జీవ రసాయన శాస్త్ర విభాగ ఆధ్వర్యంలో యూజీసీ సౌజన్యంతో జాతీయ స్థాయి సదస్సులు జరుగుతాయని విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ పట్టేటి తెలియజేశారు. అనంతరం కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సదస్సుకు ఆచార్య జే. రాజేశ్వరి అధ్యక్షులుగానూ, ఆచార్య ఎన్. వెంకట ప్రసూజ కోశాధికారి గానూ వ్యవహరించారు. .ఈ సదస్సుకు పలువురు శాస్త్రవేత్తలు శాస్త్ర సాంకేతిక రంగాలకు చెందిన వ్యక్తులు పాల్గొంటారని విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని వీసి తెలిపారు. విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య పీ.వరప్రసాద మూర్తి , ఆచార్య బీ.నాగరాజు, ఆచార్య కే. వీ శాంతిశ్రీ , విశ్వవిద్యాలయంలోని ఆచార్యులు పాల్గొన్నారు.

ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

తాడేపల్లిలో నివాళులర్పిస్తున్న నాయకులు

మేడికొండూరు ఎన్ఆర్ఐ కాలేజీలో..

ప్రజాశక్తి-తాడేపల్లి:సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు సోమవారం పట్టణంలోని నేతాజీ సెంటర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో విశ్రాంత సైనిక ఉద్యోగి జి. సాంబశివరావు, విశ్రాంత ఉపాధ్యాయులు టి.నాగేశ్వరరావు, నేతాజీ సేవాదళం నాయకులు శిల్పా శ్రీరామ్, ఎండి బాబ్జి, గంగి శ్రీనివాసరావు, మాజీ ఉపసర్పంచ్ ఎండి అమర్, ఎండి సర్దార్, యు.కల్యాణ్ కుమార్, ఎండి అప్రాజ్, రోజా టైలర్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **పెదనందిపాడు రూరల్:** బోస్ జంయతి వేడుకలు మండలంలోని కొత్తపాలెం పాఠశాలతోపాటు,అశోక పాఠశాలలో రోటరీ జిల్లా సభ్యులు పాఠశాల ఎండి పోపూరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నేతాజీ జన్మదిన వేడుకల్లో మండల విద్యాశాఖ అధికారి బాలసుబ్రమణ్యం పాల్గొని నివాళులర్పించారు.(**పజాశక్తి, పెదనందిపాడు:** కాకుమాను మండల పరిధిలోని అప్పాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గేరా మోహనరావు ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పెదనందిపాడు, శాఖా గ్రంధాలయం లో గ్రంధాలయ నిర్వహకురాలు పి సుభాషిని ఆధ్వర్యంలో నిర్వహించిన సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. **నరసరావుపేట:** స్థానిక కష్ణవేణి డిగ్రీ కళాశాలలో చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ ఎం ఆర్ కె సతీష్ బాబు, బ్రహ్మానందంలు పాల్గొన్నారు. **సత్తెనపల్లి టౌన్ :** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదిన వేడుకలను స్థానిక ప్రగతిఉన్నత పాటశాలలో ఘనంగానిర్వహించారు. ప్రగతివిద్యా సంస్థల అధినేత డాక్టర్ మక్కెన అచ్చయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. **మంగళగిరి:**పాత మంగళగిరిలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ వద్ద ఉన్న విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. జనసేన పార్టీ కార్యాలయంలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు చర్లపల్లి శ్రీనివాసరావు, మునగపాటి వెంకట మారుతీ రావు, **మేడికొండూరు.** : విశదల అడ్డరోడ్డు వద్ద గల ఎన్ఆర్ఐ ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుక జరిగింది. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీహరిరావు బోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు

ప్రజాశక్తి- పొన్నూరు రూరల్

పొన్నూరు పట్టణంలో వివిఎస్ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికల) నందు 25న ఓటర్ల దినోత్సవ సందర్భంగా సోమవారం మండల స్థాయిలో మండల రెవెన్యూ అధికారి, మండల విద్యాధికారి ఆధ్వర్యంలో వక్తృత్వం వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది.ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల నుంచి కాక కళాశాల నుంచి కూడా విద్యార్థుల కు పోటీలు ప్రారంభించడం జరిగినది .ఈ కార్యక్రమానికి వి ఎస్ ఎం పాఠశాలలో మండలంలోని వివిధ విద్యా సంస్థలు కళాశాల నుంచి విద్యార్థులు ఉపాధ్యాయులు.హాజరయ్యారు. పోటీలలో గెలిచిన విద్యార్థులకు ఓటర్ల దినోత్సవం రోజున మండల రెవెన్యూ అధికారి విద్యాధికారి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయుదురు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

వాలంటీర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి -ఫిరంగిపురం

స్థానిక మండలంలోని ఫిరంగిపురం గ్రామపంచాయతీలో ఖాళీగా ఉన్న ముగ్గురు వాలంటీర్ల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేశామని ఎంపీడీవో డి.అనురాధ ఓ ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్ కులానికి ఒకటి. ఇతరులు రెండు చొప్పున మొత్తం మూడు వాలంటరీ పోస్టులు ఈనెల 24వ తేదీ నుండి 27వ తేదీ వరకు దరఖాస్తుల కోరుతున్నట్లు తెలిపారు. అర్హులైన యువతీ,యువకులు సంబంధిత సచివాలయం నుండి ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని తెలిపారు . ఎంపికైన వాలంటీర్ల వివరాలు ఫిబ్రవరి 1వ తేదీన తెలియజేస్తామని తెలిపారు.

కల్చరల్ ఫెస్ట్

ప్రజాశక్తి -తెనాలి:స్థానిక బోస్ రోడ్డులోని నెహ్రూ నికేతన్ జూనియర్ కళాశాలలో సోమవారం కల్చరల్ ఫెస్ట్ నిర్వహించారు. కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ మురళి కాంత్ దాసరి పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన ఆధునిక, సాంస్కృతిక నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల నృత్య ప్రదర్శనకు కొరియోగ్రాఫర్ గోగినేని మధుబాబు పర్యవేక్షించారు. న్యాయ నిర్ణేతలుగా ఉపాధ్యాయులు జ్యోతి, అనిల్ కుమార్ వ్యవహరించారు. ఈ సందర్భంగా మురళీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులలో ఐక్యమత్యాన్ని,పోటీ తత్వాన్ని పెంచేందుకు కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

నేడు సిపిఐ ధర్నా

ప్రజాశక్తి తెనాలి: విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ గత 600 రోజులుగా ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో విశాఖలో చేపట్టిన ఆందోళనకు మద్దతుగా మంగళవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ చెప్పారు. స్థానిక గాంధీ నగర్‌లోని సిపిఐ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరిస్తే ఉపాధి అవకాశాలు ఆంధ్రులకు కనుమరుగైపోతాయన్నారు. ఈ పరిణామాలను తిప్పికొట్టేందుకు ప్రజాస్వామ్యవాదులు మద్దతుగా నిలవాలన్నారు. సమావేశంలో నాయకులు బి. కృష్ణ, వెంకటేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు

ఘనంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - తుళ్లూరు

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా లోకేష్ జన్మదిన వేడుకలు సోమవారం తుళ్లూరులో ఘనంగా నిర్వహించారు.స్థానిక సినిమా హాల్ సెంటరు దగ్గర నుంచి భారీ ప్రదర్శన జరిపారు. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.**తాడేపల్లి రూరల్:**ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి టిడిపి మండల కార్యాలయంలో సోమవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 40వ జన్మదిన వేడుకలు టిడిపి తాడేపల్లి మండల అధ్యక్షులు అమర సుబ్బారావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా జన్మదిన కేకును అమర సుబ్బారావు కట్ చేశారు. అనంతరం తెలుగుదేశం నాయకులు కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. **విజయపురిసౌత్**: విజయపురిసౌత్‌లోని మత్యకారుల కాలనీ లో నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.టిడిపి నాయకులు,మత్స్యకారుల సంఘం మాజీ అధ్యక్షుడు మైలపల్లి దేవుడు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా తయారు చేసిన కట్‌ను చేసి స్థానికులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు. **సత్తెనపల్లి టౌన్ :** నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు మాజీ ఏమ్మెల్యే వై.వి.ఆంజనేయులు ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. లోకేష్ జన్మదిన కేక్ ను కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు అందించారు కార్యక్రమంలో పార్టీ నాయకులు చౌట శ్రీనివాసరావు. వక్కింటి అజయ్ , ముప్పాళ్ళ మాజీ ఎంపిపి పచ్చల నాగేశ్వరరావు పాల్గొన్నారు .**కారంపూడి:**టీడీపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పంగులూరు అంజయ్య ఆధ్వర్యంలో లోకేష్ పుట్టిన రోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి పులిహోర పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.**ముప్పాళ్ల** :-మండలంలో నారా లోకేష్ జన్మదిన వేడుకల్లో టీడీపీ నాయకులు, అభిమానులు,కార్యకర్తలు కేక్ కట్ చేశారు.**పెదకూరపాడు:** పెదకూరపాడులో నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. టిడిపి ముఖ్య నాయకులు ఆర్తిమల్ల రమేష్, బెల్లంకొండ రాంగోపాల్రావు, బాష్యం ఆంజనేయులు వడ్లమూడి అప్పారావు, మద్దినేని సత్యం, మిలటరీ మౌలాలి, నాయకులు,తదితరులు పాల్గొన్నారు. **తాడేపల్లి:** అమరావతి కరకట్టపై గల చిగురాశ్రమంలో నారా లోకేశ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు కళ్లం రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ యువగళం పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు. నాయకులు ఎం.శ్రీనివాస్‌రెడ్డి, ఎన్. అబద్దయ్య, ఎ.సుబ్బారావు, జె.సాంబశివరావు. జి.శ్రీనివాసరావు, డి.కృష్ణ, కె. గోవింద రెడ్డి, పి.వీరేంద్రనాథ్, ఎం.శ్రీనివాసరావుపాల్గొన్నారు.

తాడేపల్లిలో కేక్‌కట్ చేస్తున్న నాయకులు

కుంచనపల్లిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

రేపు కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా

ప్రజాశక్తి -మంగళగిరి

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల నిలుపుదలకు వ్యతిరేకంగా, ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 25వ తేదీ ఉదయం 10 గంటలకు మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా జరుగుతుందని మంగళగిరి సిపిఎం పట్టణ కమిటీ నాయకులు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 7వ తేదీ నుండి 21వ తేదీ వరకు సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వివిధ వార్డుల్లో సిపిఎం కార్యకర్తలు సర్వే చేశారని, ఈ సర్వేలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను సర్వే బృందం దష్టికి వచ్చాయని పేర్కొన్నారు. ప్రజల పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నా కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రైతు సంఘం నాయకులు

ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-పెదనందిపాడు

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి పిలుపుమేరకు ఈనెల 26న గుంటూరులో జరిగే ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం చేయాలని రైతు సంఘం నాయకులు కొత్త వెంకట శివరావు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రమైన పెదనందిపాడులో ర్యాలీ పోస్టర్‌ను ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. మూడు వ్యవసాయ చట్టాలను సంపూర్ణంగా రద్దు చేయాలని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పించాలన్న స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని, ఢిల్లీ ఉద్యమ సందర్భంగా రైతులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని అన్నారు. ఉద్యమంలో మరణించిన రైతులకు పరిహారం అందించాలని, తదితర డిమాండ్ల పరిష్కారానికి చేపట్టిన ట్రాక్టర్ ర్యాలీలో రైతు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు, కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు ముద్దన వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పోపూరి సుధీర్, రైతు సంఘం నాయకులు జంపని రామారావు, మద్దూరి రమణ, చెన్నుపాటి సురేంద్ర,కొత్త శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి -మంగళగిరి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన పురస్కరించుకొని మంగళగిరి తెలుగు యువత ఆధ్వర్యంలో నియోజకవర్గ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. సోమవారం ఫైనల్ మ్యాచ్‌లో విజేతలకు బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతి సికె వారియర్స్ టీంకు రూ.1లక్ష నగదును టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య అందజేశారు. రెండో విజేతగా ఫ్యాక్టరీ సిసి టీమ్‌కు రూ. 50 వేల నగదును తెలుగు యువత నాయకులు భోగి వినోద్ అందజేశారు. మూడో విజేతగా దుగ్గిరాల ఫ్రెండ్స్ లెవెన్ రూ. 25 వేలను తెలుగు యువత నాయకులు కందులు నాగార్జున అందజేశారు. పాల్గొన్న టీమ్‌లన్నిటికీ క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డి.రాజు, షేక్ రియాజ్, జి.ధనుంజయరావు, టి.జానకిదేవి, ఆరుద్ర భూలక్ష్మి, ఆకుల జయ సత్య, టి.బాపనయ్య, జంగాల సాంబశివరావు, షేక్ సుభాని, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాటి హిమ బిందుకి డాక్టరేట్ ప్రధానం

ప్రజాశక్తి - చిలకలూరిపేట : స్థానిక సెయింట్ చార్లెస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ తెలుగు ఉపాధ్యాయినిగా పని చేస్తున్న ప్రత్తిపాటి హిమబిందుకి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేశారు. ప్రముఖ సంగీత విద్వాంసులు, కవి, విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు "దావులూరు వీరభద్రరావు సాహిత్యం - పరిశీలన అనే అంశం మీద పరిశోధనకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు వర్సిటీ పరీక్షా విభాగం సమన్వయకర్త డాక్టర్ పి. కిరణ్మయి సోమవారం తెలిపారు. ఎసి కాలేజీ విశ్రాంత ఉప ప్రధానాచార్యులు డాక్టర్ గుమ్మా సాంబశివరావు పర్య వేక్షణలో డాక్టరేట్ కొనసాగించారు. హిమ బిందును వర్సిటీ తెలుగు విభాగానికి చెందిన ఆచార్యులు ఎన్.వి. కష్ణారావు, మాధవి, పి.వరప్రసాద మూర్తి, డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు పాఠశాల సిబ్బంది అభినందించారు.

సిఐటియు జాతీయ కౌన్సిల్ మెంబర్‌గా నేతాజి ఎన్నిక

ప్రజాశక్తి-గుంటూరు

బెంగళూరులో జనవరి 18 నుండి 22 వరకు జరిగిన సిఐటియు 17వ అఖిలభారత మహాసభల్లో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ సిఐటియు జాతీయ జనరల్ కౌన్సిల్ మెంబర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా ఎంపికైన 1600మంది ప్రతినిధులు మహాసభకు హాజరై వివిధ రాష్ట్రాలలో కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించారన్నారు. ప్రభుత్వ రంగం పరిరక్షణకు ఐక్య పోరాటాలు రూపొందించేందుకు మహాసభల్లో చర్చ జరిగిందన్నారు. బిజెపి అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను కార్మిక వర్గం ఐక్యంగా ఎదుర్కొనాలని, ఏప్రిల్ 5న కార్మిక, కర్షక మైత్రితో జరగనున్న ఛలో ఢిల్లీ కార్యక్రమంపై కార్మిక వర్గంలో విస్తతంగా ప్రచారం నిర్వహించాలని మహాసభ తీర్మానించిందన్నారు.

రిపబ్లిక్ డే వేడుకలకు విజ్ఞాన్స్ విద్యార్థులు

ప్రజాశక్తి-గుంటూరు

షమాపర్వీన్

కేశవ్‌కుమార్ రాయ్

న్యూఢిల్లో జరిగే రిపబ్లిక్ డే పరేడ్ వేడుకలను వీక్షించేందుకు వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కార్యాలయం సోమవారం తెలియజేసింది. దేశంలోని అన్ని యూనివర్సిటీల్లో మంచి ప్రతిభ చూపిన 50 మంది విద్యార్థులకు ప్రధాన మంత్రితో కలిసి రిపబ్లిక్ డే వేడుకలను కర్తవ్యపత్‌లోని ప్రధానమంత్రి బాక్స్ నుంచి చూసే అవకాశం ఉంటుందని, ఈ వేడుకలకు ఏపీ నుండి విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థులు మాత్రమే ఎంపికయ్యారని పేర్కొంది. బిటెక్ అగ్రికల్చర్ ఇంజినీరింగ్ విద్యార్థి కేశవ్ కుమార్‌రాయ్, ఎంటెక్ విద్యార్థి మహ్మద్ షమాపర్వీన్ ఉన్నారు. ఆయా విద్యార్థులకు విజ్ఞాన్స్ ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు అభినందనలు తెలిపారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవానికి ఏర్పాట్లు : జెసి

ప్రజాశక్తి -పల్నాడు జిల్లా : పల్నాడు జిల్లాలో తొలిసారిగా నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవం వేడుకలు వైభవంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు పని చేయాలని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ మేరకు కలెక్టేట్ లోని ఎస్.ఆర్. శంకరన్ వీడియో కాన్ఫరెన్సు హాల్లో జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన అన్ని శాఖల జిల్లా అధికారులతో సోమవారం సాయంత్రం సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించే గణతంత్ర దినోత్సవం వేడుకలు జిల్లా ప్రగతిని ప్రతిభిం బించేలా నిర్వహిద్దామని తెలిపారు. కార్యక్రమం మొత్తం అందరిలో సంతోషం నింపేలా చూడాలని అధికారులకు సూచించారు. నరసరావు పేట పట్టణం డిఎస్ఎ స్టేడియం మొత్తం విద్యుత్తు కాంతుల వెలుగులు, ప్రభుత్వ శాఖలకు చెందిన అన్ని రకాల శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చెయ్యాల న్నారు. ఉద్యోగులు, సామాజిక సేవా రంగాలకు చెందిన వారికి అవార్డులు, మైక్ అండ్ లైటింగ్, బారికేడ్లు, సభావేదిక తదితర అంశాల పై అధికారులకు పలు సూచనలు చేశారు. పనుల్లో జాప్యం లేకుండా చూడాలని జిల్లా అధికారులను ఆదేశించారు. వాహన పార్కింగ్ సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. ప్రజలు అందరూ ప్రత్యక్షంగాను, పరోక్షం గాను ఎల్.ఈ.డి తెరలు ద్వారా చూసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

జిఎంసి స్పందనకు 60 ఫిర్యాదులు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజల నుండి సమస్యలపై అందే ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్క రించాలని, పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉండే అధికారులు, సచివాలయ కార్యదర్శులపై శాఖా పరమైన చర్యలు తప్పవని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ కాన్ఫరెన్స్ హాల్లో స్పందన నిర్వహించారు. ఈ స్పందనలో పట్టణ ప్రణాళిక విభాగం 18, ఇంజినీరింగ్ విభాగం 12, ప్రజారోగ్య విభాగం 8, రెవెన్యూ విభాగం 7, ఉపా సెల్ విభాగానికి సంబధించి 3 ఫిర్యాదులు మొత్తం 60 ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ తొలుత గతవారం స్పందన ఫిర్యాదుల పరిష్కారం, స్పందన పోర్టల్, ఈఆర్‌పి, వాట్సప్, కాల్ సెంటర్ల ద్వారా అందిన ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో, కార్యదర్శులతో సమీక్షించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నుండి అందే ఫిర్యాదుల పరిష్కారం పట్ల భాధ్యతతో వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి.రోజా, డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, ఎస్ఈ భాస్కర్, సిటీ ప్లానర్ మూర్తి, సిఎంఓహెచ్. డాక్టర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్

నరసరావుపేట ధర్నాలో మాట్లాడుతున్న ఎస్.ఆంజనేయ నాయక్

గుంటూరు ధర్నాలో మాట్లాడుతున్న బి.ముత్యాలరావు

సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం

108 రిలే దీక్షల్లో వివిధ యూనియన్ల మద్దతు

ప్రజాశక్తి-గుంటూరు

108 ఉద్యోగులు గుంటూరు కలెక్టరేట్ ఎదుట చేపట్టిన రెండ్రోజుల రిలే దీక్షలు సోమవారం ముగిశాయి. ప్రభుత్వం, యజమాన్యం తమ సమస్యలు పరిష్కరిచకుంటే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. యూనియన్ స్ట్రగుల్ కమిటీ నాయకులు ఆరే రామకృష్ణ అధ్యక్షతన జరిగిన దీక్షలను కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జెఎసి సెక్రెటరీ జనరల్ బి.ముత్యాలరావు ప్రారంభించారు. ఈ సందర్భం గా ముత్యాలరావు మాట్లాడుతూ ముత్యాలరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన విధంగా 108 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 108 ఉద్యోగులను కాంట్రాక్ట్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని, జీతాల చెల్లింపులో జాప్యాన్ని నివారించాలన్నారు. ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నన్నపనేని శివాజీ, సిఐటియు గుంటూరు నగర పశ్చిమ ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ 108 అంబులెన్స్ సర్వీసుల్లో పనిచేస్తున్న ఇఎంటి, పైలెట్‌లను వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్ట్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఇయంటిలకు రూ.30వేలు, పైలెట్‌లకు రూ.28వేలు జీతం ప్రతి నెలా 5వ తేదీలోగా చెల్లించాలని కోరారు. యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు బి.లక్ష్మణరావు మాట్లాడుతూ వివిధ కారణాలతో అక్రమంగా విధుల నుండి తొలగించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలన్నారు. పిఎఫ్, ఇఎస్ఐ నిమిత్తం చెల్లించాల్సిన యజమాని వాటా కూడా ఉద్యోగి జీతం నుండి మినహాయించటం అన్యాయమన్నారు. ఉద్యోగి వాటాను మాత్రమే ఉద్యోగి జీతం నుండి మినహాయించాలన్నారు. వాహనాలు సరైన కండిషన్‌లో ఉంచాలని, ప్రతి వాహనంకు మెడికల్ ఇండెంట్‌ను ప్రతి నెల సమకూర్చాలని తదితర డిమాండ్లను పరిష్కరించ కుంటే ఏక్షణంలోనైనా విధులు బహిష్కరిస్తామన్నారు. దీక్షల్లో బండి అశోక్, కత్తి పిచ్చయ్య, శివనాగేశ్వరరావు, కె.అనిల్‌కుమార్, సెట్టి ఉదయ్‌కుమార్ కూర్చుకున్నారు. దీక్షల అనంతరం నాయకులు స్పందనలో అర్జీ అందచేశారు.

ప్రజాశక్తి - నరసరావుపేట : 108 అంబులెన్స్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని వేధింపులు ఆపాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ ఆంజనేయ నాయక్ డిమాండ్ చేశారు.108 అంబులెన్స్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో సోమవారం చేపట్టిన నిరసన కార్యక్రమానికి ఆంజనేయ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. 108 ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలని ఏడాదికి 20 శాతం వేతన పెంపు అమలు చేయాలని బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ చెల్లింపులతో నిమిత్తం లేకుండా సంబంధిత సంస్థ ప్రతినెలా 1 వ తేదీన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అరబిందో ఎమర్జెన్సీ మెడికల్ సర్వీస్ సంస్థకు 108 బాధ్యతలు అప్పజెప్పిన తర్వాత అక్రమంగా వివిధ కారణాలతో విధులను తొలగించిన సిబ్బందిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 108 ఉద్యోగులపై వేధింపులు ఆపాలని ఇప్పటికైనా పరిస్థితిలో మార్పు రాకపోతే యూనియన్ ఆధ్వర్యంలో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరసన దీక్షకు సిఐటియు జిల్లా కోశాధికారి డి శివకుమారి, అధ్యక్ష కార్యదర్శులు ఈవూరి మస్తాన్ రెడ్డి, సిలార్ మసూద్, నాయకులు మస్తాన్ వలీ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో 108 సిబ్బంది పి లక్ష్మీనారాయణ, కె. రాము, ఎం. నారాయణ, ఎన్ బాజీ రెడ్డి, ఎం వెంకటేశ్వర్లు,షేక్ గౌస్ అధిక సంఖ్యలో 108 ఉద్యోగులు పాల్గొన్నారు.

నకిలీల నియంత్రణ చేపట్టాలి : ఎంపి లావు

- ఎరువులు, పురుగుమందులు సక్రమంగా అందాలి..

- కలెక్టర్ శివ శంకర్ లోతేటి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా : నకిలీ విత్తనాలు, పురుగుమందులు నియంత్రించేలా వ్యవసాయ శాఖ అధికారులు పనిచేయాలని నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు సూచించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పందన హాల్లో జిల్లా వ్యవసాయ శాఖ ఎరువులు, పురుగు మందుల కంపెనీలతో ఎంపి , కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళి జిల్లాలో సాగు అవుతున్న పంటల రకాలు, సాగు చేస్తున్న రైతులు, పంటల విస్తీరణం, పంటలు దిగుబడి, రైతులు పడుతున్న ఇబ్బందులను జిల్లా కలెక్టర్, ఎంపీ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ లావు మాట్లాడుతూ ఇటీవల అధిక శాతం రైతులు తాము వేసిన పంట దిగుబడి రావటం లేదని, విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తమ దష్టికి వచ్చిందన్నారు. రైతులు ఎటువంటి ఇబ్బంది పడకుండా ఆర్బికేల ద్వారా అందుబాటులో ఉంచాలని, నకిలీ విత్తనాలు పొరుగు మందులు నియంత్రిస్తూ, కంపెనీలపై వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో ఎంత మేర పంటల సాగుకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అవసరముందో నివేదిక రూపంలో తెలియజేయాలని ఎం.పి. లావు శ్రీకృష్ణ దేవరాయలు కోరారు. జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి మాట్లాడుతూ రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉన్నాయని, అయితే రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించి అత్యధిక పంట దిగుబడులు పొందవచ్చునన్నారు. గతంలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు రబీలో అందించిన వివరాలు, ఇంకా ఎంతమేర అవసరం ఉంది, ఇప్పుడు ఎరువుల డీలర్లు, పురుగు మందుల సప్లయ్ కంపెనీల దగ్గర ఉన్న నిల్వల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఖరీఫ్ నాటికి ముందే రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల అందుబాటులో ఉంచగలరో వివరాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు సమావేశానికి వచ్చిన డీలర్ల వద్ద ఉన్న రైతుల వివరాలు సేకరించి నేరుగా వారిని కలిసి పంటల వివరాలు, విస్తీర్ణం, పంటల దిగుబడుల పరిస్థితి, వచ్చే ఖరీఫ్ నాటికి కావాల్సిన విత్తనాలు, ఎరువులు,పురుగు మందులు వివరాలు తీసుకొని వారు ఇచ్చిన పంటల పరిస్థితి ఆధారంగా వచ్చే వ్యవసాయ సాగు నాటికి విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు సరిపడా అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ, డీలర్లు, పురుగు మందుల కంపినీలు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి శ్రీకృష్ణదేవరాయులు

అవకాశాలను అందిపుచ్చుకోవాలి : కెజివి సరిత

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక ఆర్టీసి కాలనీలోని సెయింట్ లారెల్స్ విద్యా సంస్థల్లో సోమవారం 'విద్యార్థులు వారి భవిత-దశ దిశ, తల్లిదండ్రుల బాధ్యత' అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలిసు అధికారి కెజివి సరిత హాజరై ప్రసంగించారు. కార్యక్రమానికి స్కూల్ కరస్పాండెంట్ మేకల రవీంద్రబాబు అధ్యక్షత వహించి మాట్లాడుతూ నిజాయితీ, క్రమశిక్షణకు మారు పేరుగా నిలిచిని కెజివి సరితను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. స్కూల్ డైరెక్టర్ శేషకుమారి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ తల్లిదండ్రుల చేతుల్లోనే ఉందని, పిల్లలు చెప్పే విషయాలు అన్ని తల్లిదండ్రులు విని, వారికి ఎన్నో విషయాలు చెప్పాలని కోరారు. ముఖ్య అతిథి కెజివి సరిత మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి సమాజ నిర్దేశకులని తెలిపారు. అబ్దుల్ కలాం తినటానికి తిండిలేని పరిస్థితుల్లో కూడా ఆయన గురువు వేసిన పునాది వల్ల, ఉన్నత శిఖరాలకు ఎదిగారన్నారు. గతంతో పోల్చుకుంటే విద్యార్థులకు నేడు చాలా సౌకర్యాలున్నాయని, కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలన్నారు. తల్లిదండ్రుల్ని గౌరవించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కళ్యాణి, ఆదిలక్ష్మి, ఇందిర, లావణ్య తదితరులు పాల్గొన్నారు.